ప్రజాశక్తి

బుధవారం 18 అక్టోబర్ 2023 8 పేజీలు

ఎన్‌టిఆర్ కృష్ణా

టెండర్

- రూ.42.76 కోట్లతో 13 రోడ్ల పనులకు ముందుకు రాని కాంట్రాక్టు సంస్థ
- రూ.68 కోట్ల పాత బిల్లులు చెల్లించాలని మెలిక
- రోడ్ల నిర్మాణం, మరమ్మతులు మరింత ఆలస్యం

ప్రజాశక్తి - కృష్ణాప్రతినిధి

రహదారుల నిర్మాణం, మరమ్మతులకు రోడ్లు, భవనాలు (ఆర్అండ్‌బి)శాఖ ఉత్సుకత చూపుతున్నా కాంట్రాక్టర్లు ముందుకు రావడంలేదు. తాజాగా టెండర్లు పూర్తయిన పనులకు కూడా సంబంధిత శాఖతో ఒప్పందాలు కుదుర్చుకోవడానికి కాంట్రాక్టర్లు ఆసక్తి చూపడంలేదు. ఇందుకు సుదీర్ఘకాలంగా బిల్లుల చెల్లింపులు నిలిచిపోవడమే కారణమని చెబుతున్నారు. దీంతో రహదారులకు సంబంధించిన అత్యవసర పనులు చేసేందుకు కూడా అడుగు ముందుకుపడడంలేదు.

రోడ్ల నిర్మాణం, మరమ్మతులకు ఆర్అండ్‌బి అధికారులు ప్రతి ఏడాది నివేదికలు సిద్ధం

చేస్తారు. నిధుల లభ్యతకు అనుగుణంగా టెండర్లు ఆహ్వానిస్తారు. పూర్తయిన పనులకు సంబంధించిన బిల్లులను కాంట్రాక్టర్లకు చెల్లిస్తారు. ఈవిధానాన్ని పక్కన పెట్టి తాజాగా ముఖ్యమంత్రి కార్యాలయం (సిఎంఒ) సూచనలతో కృష్ణాజిల్లాలో 13 రోడ్ల పనులకు రూ.42.76 కోట్లతో ఆర్ అండ్ బి అధికారులు సింగిల్ టెండర్ పిలిచారు. ఈనెల నాలుగో తేదీన ఈ టెండర్లను ఓపెన్ చేశారు. కానీ టెండరు దక్కించుకున్న కాంట్రాక్టు సంస్థ ఆర్అండ్‌బి శాఖతో ఒప్పందానికి నిరాకరిస్తోంది. పాత బకాయిలు చెల్లిస్తేనే ఒప్పందాన్ని కుదుర్చుకుంటామని మెలిక పెట్టింది. దీంతో అత్యవసరంగా చేపట్టాల్సిన రహదారుల నిర్మాణం, మరమ్మతుల్లో మరింత జాప్యం జరిగే అవకాశం ఉందని అధికార

(మిగతా 6లో)

దర్శనం వద్ద సందర్శకులు, సారే తెచ్చిన అన్నవరం దేవస్థానం అధికారులు (కింద)

మూడో రోజూ నామమాత్రమే...

దసరా ఉత్సవాల వార్తలు 4వ పేజీలో

శంకుస్థాపన జరిగి 14 ఏళ్లు..! నిర్మాణానికి ఇంకెన్నేళ్లు..!!

గుణదల ఫ్లైవోవర్‌పై నిరసనలో సిపిఎం నేత సిహెచ్.బాబూరావు ప్రశ్న

ప్రజాశక్తి - విజయవాడ : గుణదల ఫ్లైఓవర్ బ్రిడ్జికి శంకుస్థాపన జరిగి ఇప్పటికి 5354 రోజులైందని, దీని నిర్మాణం జరక్కపోవడంతో ప్రజలు నరకయాతన పడుతున్నారని సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు సిహెచ్.బాబూరావు విమర్శించారు. ఈ బిడ్జి నిర్మాణం గురించి వైసిపి ప్రభుత్వంగానీ, అధికార పార్టీ శాసనసభ్యుడు మల్లాది విష్ణుగానీ పట్టించుకోవడంలేదన్నారు. పనులు ప్రారంభమై 14 ఏళ్లు గడిచినా మొండిగా దర్శనమిస్తున్న పిల్లర్లే కనిపిస్తున్నాయని అన్నారు. గుణదల ఫ్లైవోవర్ బ్రిడ్జి నిర్మించాలని డిమాండ్ చేస్తూ మంగళవారం స్థానిక ప్రజలు నిరసన తెలిపారు. స్థానిక ప్రజలతో కలిసి సిహెచ్.బాబూరావు ఈ ప్రాంతాన్ని

అసంపూర్తిగా నిర్మించిన పిల్లరుపై శంకుస్థాపన జరిగిన కాలాన్ని గుర్తుచేస్తూ గడిచిన రోజులను రాస్తున్న బాబూరావు

పరిశీలించారు. మొండిగా మిగిలిపోయిన పిల్లర్లపై పనులు నిలిచిపోయిన 5354 రోజులు అయినట్లుగా అంకెలు వేసి వినూత్న నిరసన తెలిపారు. ఈ కార్యక్రమంలో బాబూరావు మాట్లాడుతూ ఈ సమస్యపై ఈనెల 26న మహాధర్నా

(మిగతా 6లో)

నందిగామలో దొంగల బీభత్సం

ప్రజాశక్తి - నందిగామ : నందిగామ పాత కరెంట్ ఆఫీస్ రోడ్‌లోని శ్రీ చలమాల వెంకటేశ్వర నిలయంలో దొంగలు బీభత్సం సష్టించారు. 18 రోజులుగా ఇంటి వారు లేని సమయాన్ని గ్రహించి, ఇంటికి వెనుకవైపు ఉన్న డోర్‌ను పగలగొట్టారు. ఇంట్లో ఉన్న బీరువాను పగలగొట్టి అరకేజీ బంగారం, 32 కేజీల వెండి ఆభరణాలు, 24 ఇంచెస్ టీవీ, మైక్రో ఓవెన్, రూ.10 వేలతో దొంగలు పరారయ్యారు. మంగళవారం మధ్యాహ్నం సంఘటన ప్రదేశాన్ని నందిగామ ఎసిపి జనార్ధన్ నాయుడు, సిఐ హనీష్ పరిశీలించారు. క్రైమ్ బ్రాంచ్ పోలీసులు దొంగల ఆచూకీ కోసం విచారణ చేస్తున్నారు.

ప్రమాదకరంగా విద్యుత్ స్తంభాలు

ప్రజాశక్తి - వీరులపాడు : జుజ్జూరు మండల కేంద్రంలోని పలు గ్రామాల్లో రాష్ట్ర ప్రభుత్వం విద్యుత్తు స్తంభాలను మార్పిడి కార్యక్రమాన్ని చేపట్టింది. ఇందులో భాగంగా ఏర్పాటు చేస్తున్న స్తంభాలు రోడ్డుమీదకు ఉండటంతో ప్రమాదాలకు కారణమవుతాయని స్థానికులు వాపోతున్నారు. కంచికచర్ల, మధిర రోడ్డుపై వాహనాల రాకపోకలు ఎక్కువగా ఉంటుంది. ఇలాంటి చోట్ల విద్యుత్ స్తంభాలు రోడ్లపై ఉండటంతో ప్రమాదాలు జరిగే అవకాశం ఉందని ప్రజలు భయాందోళనలు వ్యక్తం చేస్తున్నారు. విద్యుత్ అధికారులు స్పందించి ఈ స్తంభాలను రోడ్డుపై వాహనదారులకు ఇబ్బంది లేకుండా ఏర్పాటు చేయాలని గ్రామస్తులు కోరుతున్నారు.

పాఠశాలలకు వంట సామాగ్రి

ప్రజాశక్తి - గంపలగూడెం : మండలంలోని ఉన్న 72 ప్రభుత్వ పాఠశాలలకు వంట సామాగ్రి సరఫరా చేసేందుకు రంగం సిద్ధమైంది. ఈ మేరకు స్థానిక విద్యాశాఖ కార్యాలయానికి స్టీల్ వంట సామాన్లు చేరుకున్నాయి. ఈ సామాన్లు స్థానిక విద్యాశాఖ అధికారి పివిడిఎల్ నరసింహారావు పరిశీలించారు. స్థానిక ఇంజనీరింగ్ సహాయకులు ముత్యాల గోపాలకృష్ణ అవసరమైన కొలతల మేరకు ఉన్నాయా? లేదా? అని టేపుతో కొలిచి చూశారు. ఇప్పటివరకు అల్యూమినియం పాత్రలో వడ్డించగా, ఇకనుండి స్టీల్ పాత్రలో విద్యార్థులకు భోజనం పెట్టనున్నారు. అల్యూమినియం పాత్రకన్నా స్టీల్ పాత్ర మంచిదని ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకుంది.

ఉచిత పశువైద్య శిబిరం

ప్రజాశక్తి - వీరులపాడు : జయంతి గ్రామంలో గురువారం డాక్టర్.కే.ఎల్‌రావు కషి విజ్ఞాన కేంద్రం, గరికపాడు, రిలయన్స్ ఫౌండేషన్, పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో ఉచిత పశు వైద్య శిబిరం నిర్వహించారు. ఈ శిబిరంలో పశు వైద్యులు డాక్టర్ కె.సుమంత్ రెడ్డి, కషి విజ్ఞాన కేంద్ర శాస్త్రవేత్త డాక్టర్ టి.జశ్వంత్ రెడ్డి (పశువైద్య విభాగం) పాల్గొన్నారు. ఈ శిబిరంలో గర్భకోశ వ్యాధులు, తిరగ కట్టడం, మూగ ఎద వ్యాధులను గుర్తించి వాటికి వైద్యం అందించారు. పశువులకు 60 వ్యాధి నిర్ధారణ, ఉచిత మందులు పంపిణీ జరిగింది. ఈ కార్యక్రమంలో ఎంపిటిసి సత్యనారాయణ రెడ్డి సొసైటీ అధ్యక్షులు కోటిరెడ్డి రిలయన్స్ ఫౌండేషన్ సభ్యులు గ్రామ పెద్దలు రైతులు, ఇతర పశుసంవర్ధక సిబ్బంది పాల్గొన్నారు.

ఉచిత కంటి వైద్య శిబిరం

మండలంలోని చట్టన్నవరం గ్రామంలో మంగళవారం డాక్టర్ పిన్నమనేని సిద్ధార్థ హాస్పిటల్ వారి సౌజన్యంతో ఉచిత కంటి వైద్యశాల ఏర్పాటు చేశారు. ఈ వైద్య శిబిరంలో దాదాపు 70 మందికి పరీక్షలు నిర్వహించగా పదిమందికి శుక్లాలు ఉన్నట్లు గుర్తించి వారికి ఉచితంగా ఆపరేషన్ చేయిస్తున్నట్లు డాక్టర్లు ఖ్యాతి, ప్రీతి తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ దుర్గారావు మాజీ సర్పంచ్ మాతంగి విజయకుమారి పిఆర్ఓ రఘు పాల్గొన్నారు.

గ్రంథాలయంలో పలు కార్యక్రమాలు

ప్రజాశక్తి - తిరువూరు : తిరువూరు ప్రథమ శ్రేణి గ్రంథాలయంలో దసరా పండుగ సందర్భంగా విద్యార్థులకు వివిధ కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. మంగళవారం విద్యార్థులతో పుస్తకాలు చదివించటం, కథలు చెప్పించటం, బాలికోన్నత పాఠశాలలో ఇంగ్లీష్ ఉపాధ్యాయులు ప్రతాపరెడ్డితో స్పోకెన్ ఇంగ్లీష్ చెప్పించటం, చెస్‌లో నిష్ణాతులైన ఎస్ఎ జాన్ చెస్ ఆట గురించి విద్యార్థులకు వివరించి చెస్ ఆట ఎలా ఆడాలో నేర్పించారు. గంథాలయ అధికారిణి. కె.పద్మా వతి మూడు చెస్ బోర్డులు, కాయిన్స్ బహూకరించారు.

తగ్గిన సుబాబుల్ విస్తీర్ణం - ధర ఆశాజనకం

ప్రజాశక్తి - నందిగామ : ఎన్టీఆర్ జిల్లాలో సుబాబులు సాగు విస్తీర్ణం తగ్గిపోవడంతో ధర ఆశాజనకంగా ఉంది. ఐదేళ్లుగా సుబాబుల్ కర్రకు ధర లేక రైతులు తీవ్రంగా నష్టపోవడం జరిగింది. టన్నుకు రూ.2000 రూపాయలు ధర కూడా అందని పరిస్థితి నెలకొంది. ప్రస్తుతం కంపెనీలు టన్నుకు రూ.7200 ఇస్తూ ఖర్చులు పోను రైతుకు ఐదు వేల రూపాయలు గిట్టిబాటవుతుంది. గతంలో సరైన ధర లేక సుబాబుల్ తోటలు తొలగించడం జరిగింది. ప్రత్యామ్నాయంగా ఫైర్లు కూడా వేశారు. ప్రస్తుతం సుబాబులు రైతులకు ధర ఆశాజనకంగా మారినప్పటికీ కర్ర లేకపోవడంతో రైతులకు కొంతమంది మంచి ధర అందుకోలేకపోతున్నారు. సుబాబుల్ కర్ర సరఫరా లేకపోవడంతో కాగిత కర్మాగారాలు ధర పెంచాయి. అయినప్పటికీ కర్ర దొరకని పరిస్థితి నెలకొంది. డిమాండ్- సప్లై ఆధారంగా కర్మాగారాలు యాజమాన్యాలు వ్యవహరిస్తున్నాయి. 8 నెలల కిందట రైతుకు కేవలం 2500 లోపు మాత్రమే ధర వచ్చేది. ఇప్పుడు రైతుల చేతికి 5000 రూపాయలు ధర లభిస్తుంది. ఇంకా ధర పెరుగుతుందని వ్యాపారులు, రైతులు అంచనాలు వేసుకుంటున్నారు. వాస్తవానికి ఆంధ్ర, తెలంగాణ రాష్ట్రాల్లో రెండు సంవత్సరాల

సుబాబులు కర్ర లోడింగ్ చేస్తున్న దశ్యం

నుండి సుబాబులు సాగు విస్తీర్ణం ఘనంగా తగ్గిపోయింది. గతంలో ఎన్టీఆర్, కష్ణా జిల్లాల్లో 80,000 నుండి లక్ష ఎకరాలకు పైగా సాగు విస్తీర్ణం ఉంది. నందిగామ, జగ్గయ్యపేట, మైలవరం, తిరువూరు నూజివీడు నియోజకవర్గంలో సుబాబులు సాగు విస్తరణ ఎక్కువగా పెరగడంతో కంపెనీలు ధర తగ్గించాయి. దళారుల ద్వారా కొనుగోలు చేయడంతో రైతులు తీవ్రంగా నష్టపోవడం జరిగింది. గిట్టుబాటు ధర లేక రైతుల సుబాబులు సాగు తగ్గించారు. మరికొందరు ఉన్న తోటలను తొలగించారు. పత్తి, మిర్చి వాణిజ్య పంటలు సాగు చేసుకుంటున్నారు.

నీరిచ్చి పంటలను కాపాడండి

ప్రజాశక్తి - వీరులపాడు : నెల రోజులుగా తీవ్ర వర్షాభావం వల్ల మండలంలో పెద్దాపురం జయంతి చౌటపల్లి చట్టన్నవరం అల్లూరు దాచవరం వెల్లంకి జమ్మవరం గోకరాజుపల్లి పొన్నవరం, జగన్నాథపురం బోడవాడ గ్రామాల్లో సాగునీరు లేక పత్తి, మిర్చి మాగాణి, మొక్క జొన్న, అపరాల పంటలు, పండ్ల తోటలు పూర్తిగా ఎండిపోతున్నాయని తక్షణమే సాగునీరు విడుదల చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కష్ణానది జలాలను మన వాటాగా వాడుకోవలసిన 200 టిఎంసిల నీటిని తెలంగాణ రాష్ట్రం తరలించుకు పోయిందన్నారు. ఖరీఫ్ సీజన్ ప్రారంభమై నాలుగు నెలల దాటి అక్టోబర్ నెల వచ్చినా ఇంతవరకు ప్రభుత్వం సాగర్ జలాలు విడుదల చేయలేదన్నారు. సాగర్ జలాలు

ట్యాంకర్లతో పంట పొలాలకు నీరు పెడుతున్న దృశ్యం

రాకపోవడంతో వీరులపాడు మండల ప్రాంతంలో మేజర్ కాలవలు పూర్తిగా ఎండిపోయి నెర్రలిచ్చాయన్నారు. కోట్లాది రూపాయలతో నిర్మించిన ఎత్తిపోతల పథకం నిర్వహణ సక్రమంగా లేకపోవడంతో మోటార్లు పూర్తిగా పాడైపోయి మరమ్మతులు గురి కావడంతో స్కీము ఆయకట్టు పరిధిలో సాగు నీరు లేక పంటలు ఎండిపోతున్నాయని మండల కమిటీ పేర్కొంది.

విశ్రాంత ఉద్యోగుల బ్యాంక్ అకౌంట్లపై జాగ్రత్తలు అవసరం

జగ్గయ్యపేట: విశ్రాంత ఉద్యోగులు తమ బ్యాంకు ఖాతాలపై, వేలిముద్రలు, ఆధార్‌లపై జాగ్రత్తలు తీసుకోవాలని విశ్రాంత ఉద్యోగుల సంఘం ప్రతినిధులు వినోద్ బాబు, ధరణికోట రమణాలు అన్నారు. మంగళవారం పట్టణంలోని ఆర్టీసీ బస్టాండ్ ఆవరణలోని ధరణికోట రిటైర్డ్ ఉద్యోగుల సంఘం భవనంలో విశ్రాంత ఉద్యోగుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సంఘ ప్రెసిడెంట్ వినోద్ బాబు, సంఘ ప్రతినిధి ధరణికోట వెంకటరమణలు మాట్లాడుతూ ఇటీవల కాలంలో సంఘ సభ్యులైన జీవరత్నం విజయవాడ రోడ్ లోని ఒక బ్యాంకులోనే ఆయన ఖాతా నుండి పదివేల రూపాయలు తెలియకుండా డ్రా చేయబడ్డాయని దీనికి సంబంధించి బ్యాంక్ అధికారులను కలిసిన ఎటువంటి ప్రయోజనం కలగలేదని అన్నారు. ఈ సమావేశంలో సంఘ ప్రతినిధులు డి

మాట్లాడుతున్న విశ్రాంత ఉద్యోగుల సంఘం ప్రతినిధులు

మరియదాసు, జీవరత్నం, ముత్యాలరావు, శేషగిరిరావు, కోటేశ్వరరావు, భాషా, దశరథ, జానకయ్య, వెంకటేశ్వర్లు, ప్రకాష్ రావు పాల్గొన్నారు.

దేవస్థానంలో నిద్ర చేసిన శ్రీరాం తాతయ్య

ప్రజాశక్తి - జగ్గయ్యపేట: నారా చంద్రబాబు నాయుడు ఆరోగ్యంగా ఉండాలని, క్షేమంగా బయటకు రావాలని మండలంలోని వేదాద్రి గ్రామంలో గల శ్రీలక్ష్మీ నరసింహ స్వామి వారి సన్నిధిలో సోమవారం రాత్రి నియోజకవర్గ ఇంచార్జి, తెలుగుదేశం పార్టీ జాతీయ కోశాధికారి శ్రీరాం తాతయ్య నిద్ర చేశారు. సందర్భంగా శ్రీరాం రాజగోపాల్ కటిక నేలపై కఠోరంగా దీక్షా నిద్ర చేశారు. ఆయన వెంట టిడిపి నాయకులున్నారు.

కృష్ణానదిలో గుర్తు తెలియని మృతదేహం

ప్రజాశక్తి - వన్‌టౌన్ : ప్రకాశం బ్యారేజి కృష్ణా నదిలో ఓ గుర్తు తెలియని వ్యక్తి మృతదేహం లభ్యమైన సంఘటనపై వన్‌టౌన్ పోలీస్ స్టేషన్‌లో మంగళవారం కేసు నమోదైంది. పోలీసులు తెలిపిన వివరాల మేరకు ప్రకాశం బ్యారేజి 45, 46 ఖానాల మధ్య కృష్ణా నది నీటిలో ఓ గుర్తు తెలియని మగ వ్యక్తి మృత దేహం తేలుతూ కనిపించింది. సమాచారం అందుకున్న వన్‌టౌన్ ఎస్ఐ ఆర్. వెంకటేశ్వర రెడ్డి మృతదేహాన్ని బయటకు తీయించి కేసు నమోదు చేశారు. మృతదేహాన్ని ప్రభుత్వ ఆసుపత్రికిలోని మార్చురీకి తరలించారు. మృతుడి వయస్సు 30 నుండి 40 సంవత్సరాలు ఉండి, నలుపు రంగు టీ షర్టు, నలుపు రంగు జీన్స్ ఫ్యాంటు ధరించి ఉన్నాడు. మృతుడి వివరాలు తెలిసిన వారు వన్‌టౌన్ ఎస్ఐ 9989572798 గానీ, వన్‌టౌన్ పోలీస్‌స్టేషన్ 9154875911 ఫోన్ నెంబర్లకు తెలియజేయాలని కోరారు.

సైన్స్ పరిశోధనలపై ఆసక్తి పెంచుకోవాలి

ప్రజాశక్తి -.తిరువూరు : శాస్త్రవేత్తలు నిరంతరం పరిశోధన చేసి కనుగొన్న విషయాలను మాత్రమే జనవిజ్ఞానవేదిక ప్రచారం చేస్తుందని, సైన్స్ పరిశోధనలకు ఋజువులే ముఖ్యమని, ప్రతి విద్యార్థి సైన్స్ పరిశోధనల పట్ల ఆసక్తి పెంచుకోవాలని జెవివి సీనియర్ నాయకులు ఎం.హరికష్ణ తెలిపారు. మంగళవారం తిరువూరు సెయింట్ ఆన్స్ ఉన్నత పాఠశాలలో చెకుముకి సైన్స్ సంబరాల్లో భాగంగా జెవివి ఆధ్వర్యంలో జరిగిన సైన్స్ అవగాహన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. నవంబర్ 10న జరిగే చెకుముకి పరీక్షను 8,9,10వ తరగతులు చదువుతున్న విద్యార్థులందరూ విధిగా రాయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జెవివి ప్రతినిధులు ఎం.రాంప్రదీప్, డి.సుద ర్శన్, సిస్టర్ ప్రీతి తదితరులు పాల్గొన్నారు.

ఆరోగ్య సురక్ష శిబిరాలను వినియోగించుకోవాలి

గంపలగూడెంలో

ప్రజాశక్తి - గంపలగూడెం : ప్రతి వ్యక్తి వైద్యం చేయించుకోవడం కన్నా ముందుగానే ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని గంపలగూడెం సర్పంచ్ కోట పుల్లమ్మ, ఈవో గోగిరెడ్డి శ్రీనివాస్ రెడ్డిలు తెలిపారు. స్థానిక పంచాయతీ కార్యాలయం వద్ద జరిగిన జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఎంఇఒ పివిడిఎల్ నరసింహారావు, వైద్యాధికారులు సురేష్, స్ఫూర్తి మరియు ఆశ వర్కర్లు, సిబ్బంది, ప్రజలు పాల్గొన్నారు. **కంచికచర్ల :** కంచికచర్ల మండలం పరిటాలలో మంగళవారం జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరం నిర్వహించారు. నందిగామ ఎమ్మెల్యే డాక్టర్ మొండితోక జగన్మోహన్ రావు వైద్య శిబిరాన్ని ప్రారంభించారు. అనంతరం స్త్రీ శిశు సంక్షేమ శాఖ సిబ్బంది ఏర్పాటు చేసిన పౌష్టికాహారం స్టాల్ ను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ యద్దనపూడి ఆనంద జ్యోత్స్న, వైస్ ఎంపిపి బండి మల్లిఖార్జున్ రావు, సొసైటీ అధ్యక్షుడు మాగంటి వినయ్, ఎంపిడిఓ కె శిల్ప, కార్యదర్శి మీర్జావలి, వైసిపి నాయకులు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు. **మైలవరం :** మండలంలో ఇప్పటివరకు నిర్వహించిన 13 జగనన్న ఆరోగ్య సురక్ష శిబిరాల ద్వారా ఏడు వేల మందికి పైగా వైద్య చికిత్సలు చేసినట్లు స్థానిక శాసనసభ్యులు వసంత వెంకట కష్ణ ప్రసాద్ వెల్లడించారు. స్థానిక సచివాలయం 3 పరిధిలో మంగళవారం నిర్వహించిన జగనన్న ఆరోగ్య సురక్ష శిబిరాన్ని సందర్శించారు. రోగులను పరామర్శించారు. వారికి అందుతున్న వైద్య సేవల గురించి రోగులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైయస్సార్ ఆరోగ్యశ్రీలో 3256 వ్యాధులకు చికిత్సలు చేస్తున్నట్లు తెలిపారు. **రెడ్డిగూడెం :** నాగులూరు గ్రామంలో మంగళవారం నిర్వహించిన జగనన్న ఆరోగ్య సురక్ష శిబిరాన్ని మైలవరం శాసనసభ్యులు వసంత వెంకట కష్ణప్రసాదు సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇక్కడకు వస్తున్న వారికి కార్పొరేట్ తరహాలో వైద్య సేవలు అందిస్తున్నారని, ఇద్దరు స్పెషాలిటీ వైద్యులు, ఇద్దరు మెడికల్ ఆఫీసర్స్, ఒక కంటి వైద్యుడు అందుబాటులో ఉంటున్నారని వెల్లడించారు. **వన్‌టౌన్ :** స్థానిక 40వ డివిజన్ పున్నమి ఘాట్ నందు మంగళవారం నిర్వహించిన జగనన్న ఆరోగ్య సురక్ష క్యాంపును మాజీ మంత్రి, పశ్చిమ నియోజకవర్గ శాసన సభ్యులు వెలంపల్లి శ్రీనివాసరావు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో నగర మేయర్ రాయన భాగ్యలక్ష్మి, శాసన మండలి సభ్యులు ఎం.డి. రుహుల్లా, 40వ డివిజన్ కార్పొరేటర్ యరడ్ల ఆంజనేయ రెడ్డి, జిల్లా వైద్య శాఖ అధికారి సుహాసిని, సిఎంహెచ్ఓ రత్నావళి, వివిధ డివిజన్ల కార్పొరేటర్లు, వివిధ కార్పొరేషన్ల చైర్మన్లు, డైరెక్టర్లు,

పరీక్షలు చేయించుకుంటున్న ఎమ్మెల్సీ రుహుల్ల

పార్టీ అనుబంధ విభాగాల అధ్యక్షులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు, సచివాలయం కన్వీనర్లు, పాల్గొన్నారు. **జగ్గయ్యపేట:** పట్టణంలోని బాలికల ఉన్నత పాఠశాలలో మంగళవారం ఏర్పాటు చేసిన జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ రంగాపురం రాఘవేంద్ర పాల్గొన్నారు. ఈ సందర్భంగా చైర్మన్ రాఘవేంద్ర మాట్లాడుతూ జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం ద్వారా ప్రతి గ్రామాన్ని, ప్రతి ఇంటిని జల్లెడ పట్టి, ప్రతి ఒక్కరికి ఉచితంగా ఆరోగ్య పరీక్షలు నిర్వహిస్తారన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్లు తుమ్మల ప్రభాకర రావు, హాఫీజున్నిసా ఫిరోజ్ ఖాన్, మార్కెట్ యార్డు చైర్మన్ మానేపల్లి బ్రహ్మం, కౌన్సిలర్ పందుల రోశయ్య, మున్సిపల్ అధికారులు, సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు.

ఖరీఫ్ ధాన్యం సేకరణకు చర్యలు : పేర్ని

సమావేశంలో పాల్గొన్న ఎమ్మెల్యే పేర్ని, జెసి అపరాజిత సింగ్

ప్రజాశక్తి-కలెక్టరేట్ (కృష్ణా)

ఖరీఫ్ ధాన్యం సేకరణకు అవసరమైన అన్ని ఏర్పాట్లు రైస్ మిల్లర్లు చేసుకోవాలని మచిలీపట్నం శాసన సభ్యులు పేర్ని వెంకట్రామయ్య సూచించారు. 2023-24 ,ఖరీఫ్ ధాన్యం సేకరణపై మచిలీపట్టణం నియోజకవర్గం స్థాయిలో అవగాహనా సదస్సు మంగళవారం కలెక్టరేట్ స్పందన సమావేశ హాలులో కృష్ణాజిల్లా జాయింట్ కలెక్టర్ అపరాజిత సింగ్ తో కలసి ,రైతు భరోసా కేంద్రాల లోని గ్రామ వ్యవసాయ సహాయకులు, ధాన్యం సేకరణ కేంద్రముల ప్రెసిడెంట్లు, సెక్రటరీలు మరియు రైస్ మిల్లర్లతో ఖరీఫ్ 2023-24 ధాన్యం సేకరణపై అవగాహనా సదస్సు స్ నిర్వహించారు. ఈ సందర్భంగా శాసన సభ్యులు పేర్ని వెంకట్రామయ్య మాట్లాడుతూ రైస్ మిల్లర్ లు ధాన్యం సేకరణకు అవసరమైన మేర గోనె సంచులను జాయింట్ కలెక్టర్ నిర్దేశించిన గోడౌన్లకు ముందుగానే సరఫరా చేయవలసిందిగా ఆదేశించారు. గ్రామ వ్యవసాయ సహాయకులు ఇ-క్రాప్ నమోదు చేసిన రైతు వారి వివరములను రైతులకు కనపడే విధముగా ఈ నెల 21 నాటికి రైతు భరోసా కేంద్రములో అందుబాటులో ఉంచాలని ఆదేశించారు. జాయింట్ కలెక్టర్ ప్రతి గ్రామములో గ్రామ సభలు నిర్వహించి రైతులకు ధాన్యం సేకరణపై అవగాహన కల్పించాలని సూచించారు. జాయింట్ కలెక్టర్ అపరాజిత సింగ్ మాట్లాడుతూ ధాన్యం సేకరణ కేంద్రముల వారి యొక్క గ్రామములో కనీసం పది వాహనాలను ధాన్యం రవాణాకు అందుబాటులో ఉండేలా చూసుకోవలన్నారు. జిల్లాలో ధాన్యం సేకరణ సజావుగా సాగుటకు అవసరమైన ఏర్పాట్లు అన్ని సిద్ధం చేసుకోవలసిందిగా ఆదేశించారు. అలాగే గ్రామ వ్యవసాయ సహాయకులు, ధాన్యం సేకరణ కేంద్రాల నిర్వాహకులు యొక్క సందేహాలను తెలుసుకుని నివత్తి చేశారు. ఈ కార్యక్రమము లో జిల్లా పౌర సరఫరాల మేనేజర్ డాక్టర్ ఏ. శ్రీధర్, జిల్లా పౌర సరఫరాల అధికారి వి.పార్వతి , జిల్లా పౌర సరఫరాల అసిస్టెంట్ మేనేజర్ (టెక్నికల్), సి.హెచ్. కోటి రెడ్డి , జిల్లా కోఆపరేటివ్ అధికారి వి. ఫణి కుమార్, మచిలీపట్టణం మండల వ్యవసాయ అధికారి డి.హారిక పాల్గొన్నారు.

ట్రాన్స్‌ఫార్మర్ పేలి ఇద్దరికి గాయాలు

ప్రజాశక్తి-చల్లపల్లి: బందర్ రోడ్డులోని పెట్రోల్ బంకు వద్ద ట్రాన్స్‌ఫార్మర్ పేలడంతో ఇరువురికి గాయాలు కాగా ఆటో దద్దమైన సంఘటన మంగళవారం ఉదయం చల్లపల్లిలో జరిగింది. ట్రాన్స్‌ఫార్మర్ నుండి ఎగిసిపడిన ఆయిల్ వల్ల సమీపంలోని కొబ్బరికాయల దుకాణం, ఆటో పూర్తిగా దగ్ధమైంది.ఇద్దరు వద్దులకు తీవ్ర గాయాలు కాగా, స్థానిక ప్రభుత్వాసుపత్రిలో ప్రథమ చికిత్స అనంతరం మెరుగైన వైద్యం కోసం ఇరువురిని మచిలీపట్నం ప్రభుత్వ ఆసుపత్రికి 108 వాహనంలో తరలించారు స్థానిక యువకులు బంకు సిబ్బంది అప్రమత్తమై మంటలను అదుపు చేశారు.భారీగా ఎగసిపడిన మంటలు, శబ్దంతో స్థానికంగా భీతావహ వాతావరణం నెలకొంది.

నేడు మచిలీపట్నంలో జాబ్‌మేళా

ప్రజాశక్తి-కలెక్టరేట్ (కృష్ణా): ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివద్ధి సంస్థ మరియు జిల్లా ఉపాధి కల్పన శాఖ సంయుక్త ఆధ్వర్యంలో బుధవారం ఉదయం 10 గంటలకు మచిలీపట్నంలోని నోబుల్ కాలేజ్ వద్ద ఉపాధి కల్పన కార్యాలయం (మెడల్ కెరీర్ సెంటర్) నందు "జాబ్ మేళా" కార్యక్రమం నిర్వహించనున్నట్లు జిల్లా ఉపాధి కల్పన అధికారి డి.విక్టర్ బాబు, నైపుణ్యాభిద్ధి అధికారి శ్రీనివాసరావు ఒక ప్రకటనలో తెలిపారు.ఈ మినీ జాబ్ మేళాలో ఐసిఐసిఐ బ్యాంక్, డైకిన్ ,మెడ్ ప్లస్,ఫ్లిప్ కార్ట్,వాల్ మార్ట్,జియో కమ్యూనికేషన్స్, అపోలో ఫార్మా, ఎయిర్టెల్ పేమెంట్ బ్యాంక్‌లి వంటి కంపెనీల్లో గల వివిధ ఉద్యోగాలకు సంబంధించి ఇంటర్వ్యూలు నిర్వహించనున్నట్లు తెలిపారు. జిల్లాలోని 18 నుండి 28 సంవత్సరాల మధ్య గల 10వ తరగతి, ఇంటర్,ఐ.టి.ఐ, డిప్లొమా మరియు ఏదైనా డిగ్రీ పూర్తి చేసిన యువతీ యువకులు ఇంటర్వ్యూలకు తమ ఒయేడేటా సర్టిఫికేట్ జిరాక్స్ మరియు ఆధార్ కార్డు కాపీలతో హాజరు కావాలని తెలిపారు.ఇంటర్వ్యూలలో ఎంపిక అయినా అభ్యర్థులకు నెలకు11,000 నుండి అనుభవాన్ని బట్టి 35,000 లో వరకు వేతనం ఉంటుందని తెలిపారు.ఈ సదవకాశాన్ని జిల్లా లోని నిరుద్యోగ యువత యువకులు సద్వినియోగం చేసుకోవాలని వారు కోరారు.ఆసక్తి గల అభ్యర్థులు ముందుగా www.ncs.gov.in వెబ్సైట్ నందు తమ వివరాలకు నమోదు చేసుకోవాలని తెలిపారు.మరిన్ని వివరాలకు 8142416211 నందు సంప్రదించాలన్నారు.

పేదలకు భూములు పంపిణీ చేయాలి : సిపిఎం

ప్రజాశక్తి-గుడివాడ: పేదలకు భూములు పంపిణీ చేయాలని సిపిఎం పట్టణ కార్యద్శి ఆర్‌సిపి రెడ్డి డిమాండ్ చేశారు. గుడివాడ సుందరయ్య భవన్లో మంగళవారం విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జగన్మోహన్ రెడ్డి అధికారంలోకి వచ్చిన తర్వాత అసైన్డ్ భూములకు పూర్తి హక్కులిస్తూ పట్టాలు ఇస్తానని హామీ ఇచ్చారన్నారు. కానీ చేసేటప్పుడు అనేక నిబంధనలు దానిలో పొందుపరిచారన్నారు. పేదల చేతులకు వస్తాయని ఆశిస్తే ఆచరణలో ఇప్పుడు రాష్ట్రమంతా సర్వే జరిగిందన్నారు. కృష్ణా జిల్లాలో కూడా అసైన్డ్ భూములు సర్వే చేస్తే నూటికి 90 శాతం భూములన్ని పెద్దల అక్రమణలో వెళ్లిపోయినట్లు కనిపిస్తుందన్నారు. ఇలా ఏ రికార్డు అయినా చూస్తే మన కృష్ణాజిల్లాలో సుమారు 33,770 ఎకరాలు చేసినట్లు ఆధారాలు ఉంటే ఇలా హక్కుపత్రాలు ఇవ్వడానికి వచ్చేటప్పుడు చూస్తే మూడు వేల ఎకరాలు కూడా హక్కు పత్రాలు ఇవ్వడానికి కనిపిస్తున్నాయన్నారు. మొత్తం మండలాల్లో సర్వే జరిపి పెద్దల దగ్గర భూముల తీసుకుని పేదలకు పంచాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ సంఘం నాయకులు బుంగ మరియదాస్, ముత్యాల అనిత తదితరులు పాల్గొన్నారు.

'స్మార్ట్ మీటర్ల విధానాన్ని రద్దు చేయాలి'

ప్రజాశక్తి-గుడివాడ : స్మార్ట్ మీటర్లు బిగించే విధానాన్ని రద్దు చేయాలని సిపిఐ జిల్లా కార్యదర్శి టి.తాతయ్య డిమాండ్ చేశారు. మంగళవారం స్థానిక సిపిఐ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో అయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్‌రెడ్డి గత నాలుగు సంవత్సరాల కాలంలో తీసుకొచ్చిన అప్పులపై జరుగుతున్న పరిణామాలపై శ్వేత పత్రం విడుదల చేయాన్నారు. ప్రజల సమస్యలపై ప్రజా సంఘాల నిర్వహిస్తున్న కార్యక్రమాలను పోలీసులు అడ్డుకోవడం శోచనీయమన్నారు. రాష్ట్రంలో శాంతిభద్రతలు పూర్తిగా విఫలమయ్యాయన్నారు. ఈ సమావేశంలో నియోజకవర్గ సిపిఐ కార్యదర్శి గూడపాటి ప్రకాష్‌బాబు, నాయకులు రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

లైవ్ స్టాక్ మిషన్‌పై అవగాహన

ప్రజాశక్తి-మచిలీపట్నం రూరల్: మచిలీపట్నంలో సిరి కళ్యాణ మండపం నందు జాతీయ లైవ్ స్టాక్ మిషన్ జిల్లా స్థాయి అవగాహన సదస్సు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిల్లా సంయుక్త కలెక్టర్ అపరాజితా సింగ్ పాల్గొని మాట్లాడుతూ పాడి రైతులకు పెట్టుబడి తక్కువ, ఆదాయం ఎక్కువ వచ్చే విధంగా గొర్రెలు, మేకల పెంపకం యూనిట్, కోళ్ల ఫారం యూనిట్, దేశీయ ఆవుల యూనిట్ ఏర్పాటు చేసుకోవడానికి 2022- 26 కాల పరిమితితో ఈ పథకాన్ని తీసుకురావడం జరిగిందని తెలిపారు. ఈ పథకంలో గొర్రెలు మేకల పెంపకం పశు గ్రాసం, దానా తయారీలో శాస్త్రీయ యాజమాన్య పద్ధతుల పాటించడం ద్వారా అసంఘటితంగా ఉన్న పశుసంవర్ధక రంగాన్ని వ్యవస్థ రంగంలోనికి తీసుకువచ్చి పాలు ,గుడ్లు, మాంసం ఉత్పత్తిని పెంచి వాటికి ఆన్లైన్ విధానం ద్వారా మార్కెటింగ్ సౌకర్యాలను గ్రామస్థాయిలో నుండి జిల్లా స్థాయి వరకు ఉపాధి అవకాశాలను మెరుగు పరచడమైన లక్ష్యంగా ప్రభుత్వం అవకాశం కల్పిస్తోంది. పాడి రైతులకు మేలు కలిగించే విధంగా గొర్రెలు మరియు మేకల యూనిట్కు కనిష్టంగా 10 లక్షల నుంచి 50 లక్షల వరకు బ్యాంకు లింకేజీ తో కూడిన ప్రాజెక్టు విలువలో గరిష్టంగా 25 లక్షలు లేదా

ప్రాజెక్టు విలువలో 50 శాతం ప్రభుత్వం రాయితీ అందిస్తుంది. వాటిలో రైతులు కావలసిన యూనిట్ను ఏర్పాటు చేసుకోదలచిన సమయంలో బ్యాంకు వారు మొదటి దశ రుణాన్ని లబ్ధిదారునికి అందిస్తారు తర్వాత మొదటి దఫా సబ్సిడీ మొత్తాన్ని ప్రభుత్వం బ్యాంకుకి జమ చేయడం జరుగుతుందన్నారు.ప్రాజెక్టు పూర్తయిన తర్వాత అధికారులు ధ్రువీకరించిన పిదప రెండవ దఫా సబ్సిడీ మొత్తాన్ని కూడా బ్యాంకు ఖాతాలో ప్రభుత్వం జమ చేస్తుందని జిల్లా సంయుక్త కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమం లో బొర్రా విఠల్,జె డి అర్ రత్నకుమారి, డా.శ్రీనివాసరావు, డా.పి నాగభూషణబాబు, డా.సి శ్రీనివాస్ ఎం వెంకటేశ్వరారావు, డా.టి సాయి గోపాల్ తదితరులు పాల్గొన్నారు.

'మతోన్మాద బిజెపిని గద్దె దించాలి'

ప్రజాశక్తి-చల్లపల్లి: రానున్న ఎన్నికల్లో మతోన్మాద బిజెపిని గద్దె దించాలని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు గుజ్జుల ఈశ్వరయ్య పిలుపునిచ్చారు. సిపిఐ అవనిగడ్డ నియోజకవర్గ సమితి సమావేశం స్థానిక చంద్ర రాజేశ్వరరావు వికాస కేంద్రంలో మంగళవారం సాయంత్రం జరిగింది. ఈశ్వరయ్య మాట్లాడుతూ

మొదటిసారి ఆచితూచి అడుగులు వేసిన నరేంద్ర మోడీ రెండోసారి ఎన్నికయ్యాక దేశాన్ని అమ్మకానికి పెట్టేశారని తెలిపారు. బిజెపి అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రభుత్వ రంగ సంస్థలను ఒక్కొక్కటిగా ప్రైవేట్ పరం చేశారని, తద్వారా దేశాన్ని అమ్మకానికి పెట్టారని విమర్శించారు. రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి సంక్షేమ పథకాల పేరుతో ప్రజలకు ఒక చేత్తో ఇచ్చి అధిక ధరలతో మరో చేత్తో లాక్కుంటున్నారని తెలిపారు. రాష్ట్రంలో జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం వచ్చినప్పటి నుండి ఇప్పటి వరకు ఏం అభివద్ధి చేశారో చెప్పాలని సవాల్ విసిరారు. రాష్ట్రానికి సంక్షేమంతో పాటు అభివృద్ధి కూడా ముఖ్యమని గుర్తు చేశారు. ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా కార్యదర్శి గుత్తికొండ రామారావు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో సిపిఐ రాష్ట్ర నాయకులు నార్ల వెంకటేశ్వరరావు, జిల్లా కార్యదర్శి టి.తాతయ్య, సహాయ కార్యదర్శి అడ్డాడ ప్రసాద్ బాబు, మహిళా సమాఖ్య జిల్లా కార్యదర్శి మల్లు పెద్ది రత్నకుమారి, రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు హనుమానుల సురేంద్రనాథ్ బెనర్జీ, సీనియర్ నాయకులు మాలింపాటి కాంచనరావు తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థికి చెక్కు అందజేత

ప్రజాశక్తి-హనుమాన్ జంక్షన్: కాకులపాడు పాల ఉత్పత్తిదారుల పరస్పర సహాయ సహకార సంఘంలో పాలు పోస్తున్న పాల ఉత్పత్తి దారుడు నత్తా రాజ్ కుమార్ కుమారుడు నత్తా మనోజ్ కుమార్ నీట్ లో ర్యాంక్ సాధించిన కారణంగా కష్ణా మిల్క్ యూనియన్ వారి ప్రతిభ పథకం ద్వారా రూ.25 వేల చెక్కును చైర్మన్ చలసాని ఆంజనేయులు చేతులమీదుగా మంగళవారం అందజేశారు. అలాగే పాల సేకరణ కేంద్రం వేతన కార్యదర్శికి యూనియన్ వారి బోనస్ నిమిత్తం రూ.11,750 చెక్కును అందజేయడం జరిగింది. ఈ

కార్యక్రమంలో మేనేజర్ కిలారి కిరణ్ కుమార్, సూపర్ వైజర్ బావిశెట్టి వెంకటేశ్వరరావు, పాలకవర్గ సభ్యులు పాల్గొన్నారు.

నేడు ఉయ్యూరులో 'జగనన్నకు చెబుదాం'

ప్రజాశక్తి-ఉయ్యూరు: ఉయ్యూరు మండల కేంద్రంలో జగనన్నకు చెబుదాం కార్యక్రమాన్ని బుధవారం నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ పి. రాజాబాబు ఒక ప్రకటనలో తెలిపారు. కాకర్ల కన్వెన్షన్ హాల్లో ఉదయం 10:30 గంటలకు ప్రారంభమయ్యే ఈ కార్యక్రమాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

పెడనలో గడపగడపకూ మన ప్రభుత్వం

ప్రజాశక్తి-గూడూరు: సంక్షేమ పథకాల ప్రదాత ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి అని రాష్ట్ర గృహ నిర్మాణ శాఖ మంత్రి జోగి రమేష్ కొనియాడారు. గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం పెడన పట్టణంలోని అగస్తేశ్వరపురం సచివాలయ పరిధిలోని 15, 14, 13వ వార్డుల్లో మంగళవారం జరిగింది. ఈ కార్యక్రమంలో పెడన మునిసిపల్ ఛైర్మెన్ కట్టా నాగ కుమారి, వైస్ ఛైర్మన్ మహమ్మద్ ఖాజా, పెడన మున్సిపల్ కమిషనర్ బంటుమిల్లి మహేంద్ర, యువ నాయకుడు జోగి రాజీవ్, కౌన్సిలర్లు అబ్దుల్ జూహా జిలాని, అప్పా లక్ష్మీ నరసమ్మ, బళ్లా సాంబశివరావు పాల్గొన్నారు.

ఆక్వాఎక్స్ ఇండియా పోస్టర్ ఆవిష్కరణ

ప్రజాశక్తి-హనుమాన్ జంక్షన్: బాపులపాడు మండలం వీరవల్లిలోని ఆక్వా ఎక్స్చేంజ్ కంపెనీని మంగళవారం రాష్ట్ర మంత్రి సీదిరి అప్పలరాజు సందర్శించారు. నవంబర్ 2, 3, 4 తేదీల్లో భీమవరంలో నిర్వహించ తలపెట్టిన ఆక్వాఎక్స్ ఇండియా 2023 సదస్సు పోస్టర్‌ని ఈ సందర్భంగా ఆయన ఆవిష్కరించారు. అనంతరం విలేకరులతో మాట్లాడుతూ చంద్రబాబుపై ఆయన పార్టీ నాయకులే కుట్ర చేస్తున్నట్లు అనుమానం వ్యక్తం చేశారు. చంద్రబాబు రాజకీయాలకు పనికిరాడని, ఆయన కుటుంబ సభ్యులే చెబుతున్నట్లు చెప్పారు. చంద్రబాబు రాజకీయాలకు పనికిరాకపోతే రాష్ట్ర అధ్యక్షుడుగా ఉన్న అచ్చెన్నాయుడు గద్దె ఎక్కాలనుకుంటున్నారని విమర్శించారు.

మూడో రోజు నామమాత్రంగా సందర్శకులు

అమ్మవారిని దర్శించుకున్న చత్తీస్ ఘడ్ మాజీ స్పీకర్ ధరమ్ లాల్ కౌశిక్‌కు మెమొంటో అందజేస్తున్న ఆలయ కమిటీ సభ్యులు

దుర్గమ్మకు పట్టువస్త్రాలు సమర్పించేందుకు వస్తున్న అన్నవరం దేవస్థానం ఇఒ ఆజాద్ తదితరులు

మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డికి స్వాగతం పలుకుతున్న ఆలయ అధికారులు

ఇంద్రకీలాద్రిపై కన్నులపండువగా శరన్నవరాత్రి ఉత్సవాలు
నేడు శ్రీ మహాలక్ష్మీదేవి అలంకారంలో దర్శనం

ప్రజాశక్తి - వన్‌టౌన్ : ఇంద్రకీలాద్రిపై దసరా శరన్నవరాత్రి ఉత్సవాలు ఘనంగా జరుగుతున్నాయి. మూడోరోజు మంగళవారం శ్రీ అన్నపూర్ణాదేవి అలంకరణలో అమ్మవారు భక్తులకు దర్శనమిచ్చారు.

అన్నవరం దేవస్థానం తరపున దుర్గమ్మకు పట్టు వస్త్రాల సమర్పణ

అన్నవరం శ్రీ వీర వేంకట సత్యనారాయణ స్వామి వారి దేవస్థానం తరపున ఆలయ ఈవో, శరన్నవరాత్రుల చీఫ్ ఫెస్టివల్ ఆఫీసర్ ఎస్.ఎస్.చంద్రశేఖర్ ఆజాద్‌లు శ్రీ అన్నపూర్ణాదేవి అలంకత అమ్మవారికి మంగళవారం పట్టు వస్త్రాలు సమర్పించి, అమ్మవారిని దర్శించుకున్నారు. అంతరాలయంలో దర్శనం అనంతరం అన్నవరం దేవస్థానం ప్రతినిధుల బందానికి వేద పండితులు ఆశీర్వచనం అందించారు. అమ్మవారి శేష వస్త్రాన్ని, ప్రసాదాన్ని, చిత్రపటాన్ని అందించారు. ప్రజలందరికీ అమ్మవారి ఆశీస్సులు మెండుగా ఉండాలని ఈ సందర్భంగా కోరుకున్నట్లు ఆజాద్ తెలిపారు. ఈ విశేష కార్యక్రమంలో శ్రీ దుర్గా మల్లేశ్వర స్వామి వార్ల దేవస్థానం పాలకమండలి చైర్మన్ కర్నాటి రాంబాబు, కార్యనిర్వహణ అధికారి కె.ఎస్.రామారావు తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్ర ప్రజలకు అమ్మవారి ఆశీస్సులు ఉండాలని ప్రార్థించా...
- రాష్ట్ర పర్యావరణ, అటవీ శాఖ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి

కనకదుర్గమ్మ అమ్మవారి శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా మూడో రోజు మంగళవారం ఇంద్రకీలాద్రిపై శ్రీ అన్నపూర్ణ దేవి అలంకారంలో దర్శనమిస్తున్న కనకదుర్గమ్మ అమ్మవారిని రాష్ట్ర పర్యావరణ, అటవీ శాఖ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి దర్శించుకున్నారు. అమ్మవారి దర్శనం అనంతరం వేదపండితులు పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డికి ఆశీర్వచనం అందించారు. అమ్మవారి శేషవస్త్రం, చిత్రపటం, ప్రసాదాలను అందజేశారు. అమ్మవారిని దర్శనం చేసుకున్న అనంతరం మంత్రి రామచంద్రారెడ్డి మీడియా పాయింట్ దగ్గర మాట్లాడుతూ నాలుగున్నర ఏళ్ల పాటు ప్రభుత్వ పరిపాలన విజయవంతంగా సాగించామన్నారు. ఉత్సవాల సందర్భంగా దేవస్థానం అధికారులు చేసిన ఏర్పాట్లు బాగున్నాయన్నారు. సామాన్య భక్తులు త్వరితగతిన అమ్మవారి దర్శనం చేసుకునేలా యేర్పాట్లు చేశారని మంత్రి అన్నారు.

రాష్ట్రం సుభిక్షంగా ఉండాలని కోరుకున్నా : మంత్రి కారుమూరి

రాష్ట్రంలోని ప్రతి ఒక్కరూ సంతోషంగా ఉండాలని, అందరికీ ఆహారం సమద్ధిగా అందాలని, పాడిపంటలతో పురోభివద్ధి ప్రసాదించాలని జగన్మాతను వేడుకున్నట్లు రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి కారుమూరి నాగేశ్వరరావు అన్నారు. దుర్గమ్మను దర్శించుకున్న ఆయనకు ఆలయ అర్చకులు సంప్రదాయ పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. అంతరాలయంలో దర్శనం అనంతరం ఆశీర్వచనం అందించారు. అమ్మవారి శేష వస్త్రాన్ని, ప్రసాదం, చిత్రపటాన్ని బహూకరించారు. అనంతరం మంత్రి మాట్లాడుతూ రాష్ట్రంలో సంక్షేమ పథకాలు నిరాఘాటంగా, ఎటువంటి అవాంతరాలు లేకుండా కొనసాగేందుకు ప్రభుత్వానికి శక్తిని ఇవ్వాలని దుర్గమ్మను వేడుకున్నానని మంత్రి కారుమూరి నాగేశ్వరావు తెలిపారు.

దుర్గగుడిలో లోపభూయిష్టంగా దసరా ఏర్పాట్లు
జనసేన నగర అధ్యక్షులు పోతిన మహేష్ విమర్శలు

దుర్గమ్మగుడిలో దసరా ఏర్పాట్లు లోపభూయిష్టంగా వున్నాయని జనసేన పార్టీ విజయవాడ నగర అధ్యక్షులు పోతిన వెంకట మహేష్ విమర్శించారు. మంగళవారం దుర్గగుడి మీడియా పాయింట్ వద్ద ఆయన మాట్లాడుతూ దసరా ఉత్సవాల్లోని లోపాలను ప్రస్తావిస్తూ ఉంటే మాట్లాడకుండా మైక్ కట్ చేసి దేవాదాయ శాఖ అధికారులు, ఫెస్టివల్ ఆఫీసర్ ఆజాద్ అడ్డుపడటం సరికాదని అన్నారు. దీనికి పోలీస్ శాఖ వారు సహకరించారని, ఇలా చేయడం సామాన్య భక్తుల గొంతు నొక్కడమేనని విమర్శించారు. తాను అమ్మవారి కాపలాదారుడినని, అమ్మవారికి ఏ చిన్న లోపం జరిగినా ప్రశ్నిస్తానని అన్నారు. అమ్మవారి ఆలయంలో దసరా ఉత్సవ శోభ లేదని, అంతరాలయంలో పూల అలంకారానికి కూడా అమ్మవారు నోచుకోలేదని ఆందోళన వ్యక్తం చేశారు. బంగారు తాపడం పాలిష్ కూడా చేయించలేదన్నారు. ఈ మాత్రం దానికి పాలకమండలి, ఫెస్టివల్ ఆఫీసర్‌లు, దేవాదాయ శాఖ మంత్రి, ఈవో ఎందుకని మహేష్ ప్రశ్నించారు. మహేష్ వెంట ధార్మిక మండల సభ్యులు కరిమికొండ శివరామకష్ణ, శిరీష, రాళ్లపూడి గోవింద్, అడ్డగిరి పుల్లారావు, ఉమామహేశ్వరి, ఉదయ లక్ష్మి, విజయలక్ష్మి, కార్తీక్ ఉన్నారు.

జగన్మాత దర్శనం కోసం వచ్చే ప్రతి ఒక్కరు భక్తి భావంతో మెలగాలని, ఆధ్యాత్మిక భావజాలంతో కూడిన వ్యాఖ్యలు చేయడం వారి గౌరవానికి మరింత శోభ చేకూరుస్తుందని శ్రీ దుర్గా మల్లేశ్వర స్వామి వార్ల దేవస్థానం పాలక మండలి చైర్మన్ కర్నాటి రాంబాబు అన్నారు. దసరా ఉత్సవాల సందర్భంగా మూడో రోజు మంగళవారం అన్నపూర్ణాదేవి అలంకారంలో దుర్గమ్మను దర్శించుకునేందుకు ఆలయానికి జనసేన నగర అధ్యక్షులు, పశ్చిమ ఇన్‌చార్జ్ పోతిన వెంకట మహేష్ మీడియా పాయింట్‌లో దేవాలయంలో ఏర్పాట్లు తదితర విషయాలపై మాట్లాడారు. మహేష్ వ్యాఖ్యలకు ఖండనగా చైర్మన్ రాంబాబు మీడియాతో మాట్లాడుతూ రాజకీయ పార్టీలకు చెందిన కొందరు నాయకులు ఆలయ ప్రాంగణంలో రాజకీయాలు మాట్లాడటం సమంజసం కాదని హితవు పలికారు. గతంలో ఎన్నడూ లేనివిధంగా ఆలయ ప్రాంగణాన్ని పూల అలంకరణతో శోభ తీసుకురావడం జరిగిందన్నారు. కొండచర్యలు విరిగిపడే అవకాశం వున్నప్రాంతాలను నేషనల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ రాక్ మెకానిక్స్ నిపుణులు పరిశీలించారని, వారి సూచనల మేరకు పూర్తి భద్రతా చర్యలు తీసుకున్నట్లు తెలిపారు. సామాన్య భక్తులకు పెద్ద పీట వేసి సత్వరమే అమ్మవారి దర్శనం చేసుకునేలా కొన్ని ప్రత్యేక ఏర్పాట్లు చేశామని వివరించారు. ఈ ఏడాది చేసిన ఏర్పాట్లు భక్తులు ఎంతో సంతప్తి వ్యక్తం చేస్తుంటే కేవలం రాజకీయ దురుద్దేశంతో పవిత్రమైన ఆలయ ప్రాంగణంలో అవాస్తవాలు మాట్లాడి భక్తుల మనోభావాలను దెబ్బతీసేలా మాట్లాడటం సరికాదన్నారు. దర్శనం కోసం వచ్చేవారు గౌరవప్రదంగా వ్యవహరించాలని చైర్మన్ కర్నాటి రాంబాబు విజ్ఞప్తి చేశారు..

దసరా శరన్నవరాత్రుల సందర్భంగా స్థానిక చిట్టినగర్‌లోని శ్రీ మహాలక్ష్మి అమ్మవారి దేవస్థానంలో అమ్మవారు దసరా మూడో రోజైన మంగళవారం శ్రీ గాయత్రీ దేవి అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చారు. తెల్లవారుజాము నుంచే పెద్ద సంఖ్యలో భక్తులు, ముఖ్యంగా మహిళలు శ్రీ మహాలక్ష్మి అమ్మవారి దేవస్థానానికి చేరుకొని అమ్మవారిని దర్శించుకుని పూజలు చేశారు. చత్తీస్ ఘడ్ మాజీ స్పీకర్ ధరమ్ లాల్ కౌశిక్, కేబిఎన్ కాలేజీ ప్రిన్సిపల్ నారాయణరావు, తెలుగుదేశం పశ్చిమ నాయకులు ఎం ఎస్. బేగ్, దుర్గగుడి రెన్నోవేషన్ కమిటీ మాజీ చైర్మన్ పోతిన పైడిరావు తదితర ప్రముఖులు అమ్మవారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా శ్రీ నగరాల సీతారామస్వామి శ్రీ మహాలక్ష్మి అమ్మవార్ల దేవస్థానం కమిటీ అధ్యక్షులు లింగిపిల్లి అప్పారావు, కార్యదర్శి మరుపిళ్ళ హనుమంతరావు, కోశాధికారి పిళ్ళా శ్రీనివాసరావు, గౌరవ అధ్యక్షులు బెవర సూర్యనారాయణ మాట్లాడుతూ దేవస్థానంలో అమ్మవారిని దర్శించుకునేందుకు విచ్చేస్తున్న వేలాదిమంది భక్తులకు చక్కగా అమ్మవారి దర్శనం అయ్యేలా తగిన ఏర్పాట్లు చేయడం జరిగిందన్నారు. అలాగే ప్రతినిత్యం దేవస్థానం ప్రాంగణంలో ఏర్పాటు చేసిన కళావేదికపై పలు సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. సాంస్కృతిక కార్యక్రమాలకు భక్తుల నుండి చక్కటి ఆదరణ లభిస్తుందని వారు వివరించారు. దసరా ఉత్సవాల కార్యక్రమంలో దేవస్థానం పాలక మండలి సహాయ కార్యదర్శి పొట్నూరి దుర్గాప్రసాద్, ఆర్గనైజింగ్ సెక్రటరీ కొరగంజి భాస్కరరావు, కార్యవర్గ సభ్యులు పోతిన బేసికంటేశ్వరుడు, మజ్జి ఈశ్వరరావు, మజ్జి శ్రీనివాసరావు, కామందుల నరసింహారావు, భోగవల్లి శ్రీధర్, పోతిన వెంకట ధర్మారావు, బంక హనుమంతరావు, బెవర సాయి సుధాకర్ పాల్గొన్నారు.

శ్రీ వేణుగోపాలస్వామి ఆలయంలో...

స్థానిక కొత్తపేటలోని శ్రీ సత్యభామ రుక్మిణి సమేత శ్రీ వేణుగోపాల స్వామి వారి దేవస్థానంలో దసరా ఉత్సవాలు ఘనంగా జరుగుతున్నాయి. మంగళవారం దేవాలయంలో నెలకొని ఉన్న శ్రీ రాజ్యలక్ష్మి అమ్మవారు దసరా మూడో రోజున శ్రీ అన్నపూర్ణాదేవి అలంకారంతో భక్తులకు దర్శనమిచ్చారు. దసరా ఉత్సవాల సందర్భం గా దేవస్థానం పాలక మండలి చైర్మన్ వంజరపు సూర్యారావు రాజ్యలక్ష్మి దంపతులు అమ్మవారిని దర్శించు కుని పూజలు చేశారు. ఈ సందర్భంగా సూర్యా రావు మాట్లాడుతూ దసరా సంద ర్భంగా శ్రీ వేణుగోపాల స్వామి వారి ఆలయంలో భక్తులకు ఎటువంటి ఇబ్బంది కలగకుండా చక్కటి ఏర్పాట్లు చేసినట్లు చెప్పారు. దసరా రోజుల్లో భక్తులు పెద్ద సంఖ్యలో విచ్చేసి ఉత్సవాల్లో పాల్గొనాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

మైలవరం : దసరా శరన్నవరాత్రి మహోత్సవాల్లో భాగంగా కోట వెనుక ఉన్న కోట మహాలక్ష్మి ఆలయంలో, స్థానిక కెడిసిసి బ్యాంకు వద్ద శ్రీ దుర్గా మోటార్స్ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన అమ్మవారు మంగళవారం అన్నపూర్ణాదేవిగా దర్శనమిచ్చారు. మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని పూజా కార్యక్రమాలు నిర్వహించారు. శ్రీ దుర్గా మోటార్స్ వర్కర్స్ యూనియన్ ఏర్పాటు చేసిన కార్యక్రమంలో స్థానిక శాసనసభ్యులు వసంత వెంకట కష్ణ ప్రసాద్ పాల్గొని అమ్మవారిని దర్శించుకున్నారు. అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. రుక్మిణి సమేత పాండురంగ ఆలయం వద్దఅమ్మవారిని కూరగాయలతో అలంకరించారు.

చిట్టినగర్ మహాలక్ష్మి అమ్మవారి దేవస్థానంలో దసరా ఉత్సవాల సందర్భంగా సాంస్కృతిక కార్యక్రమాల్లో చిన్నారులు

దుర్గగుడిలో మీడియా పాయింట్‌లో మాట్లాడుతున్న జనసేన నాయకులు పోతిన మహేష్

మహామండపం ఆరవ అంతస్తులో కుంకుమ పూజల్లో పాల్గొన్న యాత్రికులు

మూలానక్షత్రం రోజున కొండపైకి వాహనాలకు అనుమతి లేదు

ప్రజాశక్తి - విజయవాడ అర్బన్ : దేవీ శరన్నవరాత్రి మహోత్సవాలను పురస్కరించుకొని మూలానక్షత్రం (అమ్మవారి జన్మనక్షత్రం) రోజున (20వ తేదీ) శుక్రవారం అమ్మవారు సరస్వతీ దేవి అలంకారంలో భక్తులకు దర్శనమివ్వనున్నారని, ఆరోజున అధిక సంఖ్యలో భక్తులు అమ్మవారిని దర్శించుకునే అవకాశమున్నందున ఎక్కడా ఎటువంటి లోటుపాట్లకు తావు లేకుండా పటిష్ట ఏర్పాట్లు చేసినట్లు రాష్ట్ర దేవాదాయ, ధర్మాదాయ శాఖ మంత్రి కొట్టు సత్యనారాయణ తెలిపారు. భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకొని క్యూలైన్లను నిర్వహించనున్నట్లు వెల్లడించారు. ముందు జాగ్రత్తగా ఆ రోజున ఎటువంటి వాహనాలను ఇంద్రకీలాద్రిపైకి అనుమతించకూడదని నిర్ణయించినట్లు తెలిపారు. వద్ధులు, వికలాంగుల ప్రత్యేక దర్శన స్లాట్లను, కొండపైకి తీసుకొచ్చే వాహనాలను రద్దు చేసినట్లు, తెలిపారు.

మైలవరంలో కూరగాయలతో అలంకరణ

మీడియా పాయింట్ వద్ద మాట్లాడుతున్న దుర్గగుడి చైర్మన్ కర్నాటి రాంబాబు

వేణుగోపాలస్వామి దేవాలయంలో శ్రీఅన్నపూర్ణాదేవిని దర్శించుకుంటున్న ఆలయ చైర్మన్ సూర్యారావు

శ్రీ అన్నపూర్ణాదేవి అలంకారంలో దుర్గమ్మ దర్శనానికి క్యూ లైన్లో యాత్రికులు

పిల్లలకు బిస్కెట్లు పంపిణీ చేస్తున్న దాతలు

భోజనం వడ్డిస్తున్న వాలంటీర్లు

కృష్ణాలో సాగునీటి కొరత లేదు : కలెక్టర్

మచిలీపట్టణం అభివృద్ధి సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ రాజాబాబు

ప్రజాశక్తి-కలెక్టరేట్ (కృష్ణా)

కృష్ణాజిల్లాలో సాగునీటి కొరత లేదని కలెక్టర్ పి.రాజాబాబు స్పష్టం చేశారు. మంగళవారం మండలాధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి జిల్లాలో ఓటర్ జాబితాల సమగ్ర సవరణ, నవీకరణ సాగునీటి సమస్యలు, పాఠశాల కళాశాల విద్యార్థులలో ఎనీమియా నివారణకు తీసుకోవలసిన చర్యలపై కలెక్టర్ సమీక్షించారు. కలెక్టర్ మాట్లాడుతూ ఏ కాలువలకు ఎప్పుడు సాగునీరు ఇస్తారో తెలియక రైతులు అపోహ పడుతున్నారని అన్నారు. కాలువ శివారు ప్రాంతాలలో సాగునీటి సమస్య అధిగమించేందుకు సాగునీటి సరఫరా రెగ్యులేట్ చేయాలన్నారు. ఏ కెనాల్స్‌కు ఏ తేదీలలో సాగునీటి సరఫరా ఉంటుందో స్టేట్మెంట్ తయారుచేసి సమాచారం ముందుగా సంబంధిత అధికారులకు, రైతులకు చేరేలా చూడాలన్నారు. ఒక కుటుంబంలోని ఓట్లన్ని ఒకే పోలింగ్ కేంద్రంలో ఉండేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఓటర్ జాబితాలన్నీ క్షేత్రస్థాయిలో బిఎల్వోలు సరిగా వెరిఫై చేయాలని, ప్రతివారం ప్రగతి సమీక్షిస్తామని అన్నారు. క్షేత్ర స్థాయిలో సరిగా వెరిఫికేషన్ నిర్వహించని వారిపై చర్యలు తీసుకుంటామన్నారు. ముందుగా పాఠశాల, కళాశాల విద్యార్థులలో ఎనీమిక్ వారిని గుర్తించాలని, ఎనీమియా నివారణకు వారికి రెగ్యులర్‌గా ఆహారం తీసుకునే సమయంలో మెడిసిన్ ఇవ్వాలన్నారు.

మచిలీపట్నం రూపురేఖలు మార్చాలి

నగరాన్ని తలపించేలా మచిలీపట్నం రూపు రేఖలు మార్చి సుందరంగా తీర్చిదిద్దేందుకు తగిన చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ పి. రాజాబాబు అధికారులను ఆదేశించారు. మంగళవారం జిల్లా కలెక్టర్ నగరంలోని వారి చాంబర్లో మేయర్ చిటికెన వెంకటేశ్వరమ్మతో కలసి మునిసిపల్ అధికారులు, ముడా అధికారులతో సమావేశం నిర్వహించారు. నగరపాలక సంస్థ నిర్వహణ పట్ల జిల్లా కలెక్టర్ తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ నగరాన్ని అభివృద్ధి చేయుటలో మేయర్ సంపూర్ణ సహకారం అందించాలని కోరారు. మచిలీపట్నంలో సాయంత్రం ఆవులు, గేదెలు రహదారులపై ఉంటూ వాహనాల రాకపోకలకు చాలా అంతరాయం కలిగిస్తున్నాయన్నారు. పట్టణ ప్రణాళిక విభాగం శిల్పులతో చర్చించి విద్యుత్ దీపాలు, ముఖ్యమైన కూడళ్లను మెరుగుపరుచుట వంటి కార్యక్రమాలను చేపట్టాలన్నారు. మచిలీపట్నంలో మురుగునీటి వ్యవస్థ సరిగాలేదని, దాన్ని మెరుగుపరచాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ప్రధాన రహదారుల్లో కొన్ని ఆక్రమణలు ఉన్నాయని వాటన్నిటిని తొలగించి, వర్షపు నీరు సజావుగా వెళ్లేందుకు కాలువల్లో పూడిక చేయాలన్నారు. మూడు స్తంభాల కేంద్రం నుండి బైపాస్ రహదారి మీదుగా లక్ష్మీ టాకీస్ వరకు ఉన్న రహదారులు మొదట సుందరంగా తీర్చిదిద్దాలన్నారు. ఈ సమావేశంలో మచిలీపట్నం ఆర్డిఓ శివ నారాయణ రెడ్డి, మున్సిపల్ కమిషనర్ చంద్రయ్య, ముడా విసి రాజ్యలక్ష్మి, మునిసిపల్ ఈఈ పి.శ్రీకాంత్, సహాయ నగర ప్లానర్ మల్లికార్జున, ముడా ప్రణాళిక అధికారి శాంతిలత, జూనియర్ ప్రణాళిక అధికారి సుజనా కుమారి పాల్గొన్నారు.

ఈవిఎంల తనిఖీ

కలెక్టరేట్‌లోని ఈవీఎం గోడౌన్‌లో ఈవీఎంలు, వివిప్యాట్ ల ఫస్ట్ లెవెల్ చెక్ (ఎఫ్ఎల్‌సి) ప్రక్రియను జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ పి రాజాబాబు పరిశీలించారు. ఎన్నికల సంఘం నిబంధనలు తప్పక పాటించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ఈవీఎంల ఫస్ట్ లెవెల్ తనిఖీ వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో జరగాలని, గుర్తింపు పొందిన అన్ని రాజకీయ పార్టీల ప్రతినిధులు తప్పకుండా హాజరయ్యేలా చూడాలని అధికారులకు సూచించారు. ఐడి కార్డులు లేకుండా ఇతరులను లోనికి అనుమతించరాదని, మొబైల్ ఫోన్లు లోనికి అనుమతించకూడదని, భద్రతా అధికారులు నిత్యం అప్రమత్తంగా ఉండాలని చెప్పారు. ఫస్ట్ లెవెల్ చెకింగ్ పర్యవేక్షకులు డిపిఓ నాగేశ్వర నాయక్, కలెక్టరేట్ ఎన్నికల విభాగం అధికారులు కలెక్టర్ వెంట ఉన్నారు.

'గీత కార్మికుల సంక్షేమానికి చర్యలు తీసుకోవాలి'

ప్రజాశక్తి-ఉయ్యూరు: కల్లు గీత కార్మికుల సంక్షేమానికి ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని, కల్లుగీత కార్పొరేషన్‌ను పునరుద్ధరించి ఫెడరేషన్‌గా మార్చాలని కల్లుగీత కార్మిక సంఘం జిల్లా గౌరవ అధ్యక్షులు వాకా రామచంద్రరావు అన్నారు. మంగళవారం నాగళ్ల రాజేశ్వరమ్మ జానకి రామయ్య విజ్ఞాన కేంద్రంలో విలేకరులతో ఆయన మాట్లాడుతూ ప్రస్తుతం ప్రభుత్వం నుండి వత్తికి ఎటువంటి రక్షణ లేకపోవటంతో మన కల్లుగీత వత్తి కనుమరుగయ్యే ప్రమాదం ఏర్పడిందని వత్తిదారులకు 10 లక్షలు ఎక్స్‌గ్రేషియో ప్రకటించినప్పటికి విధి విధానాలు ప్రకటించకపోవటంతో చెట్లు పై నుండి పడిపోయినవారికి అందని ద్రాక్షాలాగా తయారయ్యిందని చేతి వత్తిదారులకు అందిస్తున్న సంక్షేమ పథకాలలో గీత కార్మికులకు వై.యస్.ఆర్. గీతన్న నేస్తం లేకపోవటం, కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన విశ్వకర్మ కౌసల్య యోజన పథకంలో కల్లు గీత వత్తిని చేర్చకపోవటం అన్యాయం ఆయన తెలిపారు. ఈ నెల 25వ తేదీన ఉయ్యూరులో జరిగే కష్ణాజిల్లా 10వ మహా సభలకు పెద్ద సంఖ్యలో గీత కార్మికులు హజరై జయప్రదం చేయాలని ఆయన కోరారు. మహాసభ కరపత్రాన్ని విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో వీరంకి రేణుకేశ్వరరావు, వేదాల రామచంద్రరావు, ఎం సుబ్బారావు, మరీదు పాండురంగారావు, జంపాన లక్ష్మయ్య, జోగి వీరబాబు, వాకా శ్రీనివాసరావు, మరీదు సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

బాల్య వివాహాలను నిర్మూలిద్దాం

ప్రజాశక్తి-ఉంగుటూరు (గన్నవరం) : ఉంగుటూరు మండల ప్రజా పరిషత్ ఆవరణలోని స్త్రీ శక్తి భవనం మీటింగ్ హాల్లో ఎంపిడిఓ జి.ఎస్.వి శేషగిరిరావు అధర్వంలో బాల్య వివాహాలు నిర్మూలనపై స్వయం సహాయక సంఘం సభ్యులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బాలికలను

చదువుకునే వయసులోనే వివాహ బంధం పేరుతో బంధనం వేస్తున్నారన్నారు. ఆడపిల్ల భారం కాదు భవితకు ఆధారమన్నారు. బాల్య వివాహాల నిర్మూలనకు ప్రతిఒక్కరి సహకారం అవసరమన్నారు. అనంతరం బాల్య వివాహాల నిర్మూలనపై ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎపిఎం సాంబశివరావు తదితరులు పాల్గొన్నారు.

జాన్‌బి మృతికి నివాళి

ప్రజాశక్తి-ఉయ్యూరు: ప్రజల సంక్షేమం కోసం పాటుపడిన సిపిఎం సభ్యురాలు షేక్ జాన్‌బి అకాల మరణం బాధాకరమని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కోసూరు శివ నాగేంద్ర అన్నారు. మంగళవారం చిన్న ఓగిరాల గ్రామానికి చెందిన జాన్ బి అనారోగ్యంతో మృతిచెందింది. ఈ సందర్భంగా సిపిఎం నాయకులు మాట్లాడుతూ కాలువ గట్టు నివాస ప్రాంతాలకు మౌలిక వసతులు కల్పించాలని ఆమె ఉద్యమాల్లో చురుగ్గా పాల్గొనేవారన్నారు. జాన్‌బి మృతికి సిపిఎం పట్టణ కార్యదర్శి బి రాజేష్, తప్పెట్ల వెంకటేశ్వర్లు, కుమార్, పద్మ, రాముడు నివాళులర్పించారు.

వివిధ రూపాల్లో దుర్గమ్మ దర్శనం

ప్రజాశక్తి-గుడ్లవల్లేరు: మండలంలోని వేమవరం గ్రామములో వేంచేసి ఉన్న శ్రీ కొండలమ్మ అమ్మవారి దేవస్థానంలో దసరా శరన్నవరాత్రులలో భాగంగా మంగళవారం అమ్మవారు శ్రీ గజలక్ష్మి దేవిగా యాత్రికులకు దర్శనమిచ్చారు. ఈ కార్యక్రమంలో గుడివాడ వైసిపి నాయకులు పాలడుగు రాంప్రసాద్ దంపతులు, దేవస్థాన కార్యనిర్వహణాధికారి కానూరి సురేష్‌బాబు, ధర్మకర్తల మండలి అధ్యక్షులు శేషం వీర వెంకట కృష్ణమూర్తి, సభ్యులు పామర్తి వెంకటస్వామి, బాడిగ లీల సౌజన్య, నారేపాలెం వెంకట నిర్మల పాల్గొన్నారు. సాయంత్రం నుండి సాయంకాలార్చన, ఉంజల్ సేవ, పంచ హారతులు నిర్వహించారు. మధ్యాహ్నం గీత భక్త సమాజం, శ్రీ మహాలక్ష్మి భక్త మహిళా సమాజము వారిచే భజన కార్యక్రమము, రాత్రి సి.హెచ్. మేఘన శ్రీ లక్ష్మి వారిచే కూచిపూడి నత్య ప్రదర్శన మరియు శ్రీనివాసా భజన సమాజం, గుడ్లవల్లేరు వారిచే భక్తి సంగీత విభావరి నిర్వహించారు.

గుడివాడ: విజయదశమిని పురస్కరించుకుని దేవి శరన్నవరాత్ర మహోత్సవాలు మూడో రోజు మంగళవారం అమ్మవారు పలు దేవాలయాలలో వివిధ రూపలలో దర్శనమించారు. స్థానిక బంటుమిల్లి రోడ్‌లో వేంచేసియున్న శ్రీ భీమేశ్వరస్వామివారి దేవస్థానములో శ్రీ దేవి శరన్నవరాత్రి మహోత్సవాలల్లో భాగంగా అమ్మవారు శ్రీ అన్నపూర్ణదేవి అవతారంలో దర్శనమిచ్చారు. దేవస్థానము అభివృద్ధి కమిటి చైర్మన్ చందరాల హరిరాంబాబు, కార్యనిర్వహాణాధికారి షణ్యగం నటరాజన్, కమిటీ సభ్యుల నేతృత్వంలో అమ్మవారికి ప్రత్యేకపూజలు నిర్వహించారు. స్థానిక గౌరీశంకరపురంలో వేంచేసియున్న శ్రీ గౌరీశంకరస్వామి వారి దేవస్థానములో శ్రీగజలక్ష్మీదేవిగా యాత్రికులకు దర్శినమిచ్చారు. ఈ కార్యక్రమాల్లో దేవస్థానము అభివృద్ధి కమిటి చైర్మన్ పంచకర్ల వెంకట్, సభ్యులు, షణ్యగం నటరాజన్, పట్టణ ప్రముఖులు, ఆలయ అర్చకులు పాల్గొన్నారు. పట్టణ వైసీపీ అధ్యక్షుడు గొర్ల శ్రీను, ఎన్టీఆర్ స్టేడియం కమిటీ వైస్ చైర్మన్ పాలేటి చంటి పాల్గొని అమ్మవారికి ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించారు. గుడివాడలో వేంచేసియున్న శ్రీ వేణుగోపాలస్వామి వారి దేవస్థానములో శ్రీ దేవి శరన్నవరాత్ర మహోత్సవాల్లో భాగంగా ధనలక్ష్మీ అలంకరణలో దర్శనమిచ్చారు. ఈ కార్యక్రమాల్లో అభివృద్ధి కమిటి చైర్యన్ దుడ్డు చిన్నా, ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ యార్లగడ్డ శ్రీనివాసరావు (వాసు), ధర్మకర్తల మండలి సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

హనుమాన్‌జంక్షన్: కొత్తపల్లి ఉత్సవ కమిటీ అధ్వర్యంలో అన్నపూర్ణదేవి అలంకరణలోని అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. మహిళలు అధికసంఖ్యలో పాల్గొని కుంకుమార్చన నిర్వహించారు. తదనంతరం ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో రెండు వేల మందికి అన్నప్రసాద వితరణ నిర్వహించారు. వీరవల్లి షిరిడిసాయిబాబా మందిరంలో అర్చకులు శ్రీనివాసరావు ఆధ్వర్యంలో అమ్మవారికి లలిత సహస్రనాయపారాయణం, కుంకుమార్చన నిర్వహించారు. ఆలయ కమిటీ సభ్యులు కోడెబోయిన



గుడ్లవల్లేరులో...

బాబి, రావి ఈశ్వర్, తవ్వా ఆదిలక్ష్మి, కొనకళ్ల అన్నపూర్ణ, తదితరులు పాల్గొన్నారు. మల్లవల్లిలో నిర్వహిస్తున్న శ్రీదేవీ శరన్నవరాత్రి మహోత్సవాల్లో అమ్మవారికి పసుపులేటి ప్రసాద్ దంపతులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఉత్సవ కమిటీ సభ్యులు అక్కినేని మాణిక్యాలరావు గురుస్వామి, పోలవరపు బాపయ్య, యనమదల వెంకయ్యారావు ఏర్పాట్లను పర్యవేక్షించారు. రంగయ్యప్పారావు పేట, కాకులపాడు, రంగన్నగూడెంలలో అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. **మచిలీపట్నం రూరల్:** మచిలీపట్నం స్థానిక అజాద్ రోడ్‌లోని శ్రీ కన్యకా పరమేశ్వరి దేవాలయంలో నిర్వహిస్తున్న శ్రీదేవి నవరాత్రి మహోత్సవాలలో భాగంగా పార్వతీ దేవికి, శ్రీ కన్యకా పరమేశ్వరి దేవికి సహస్రనామ కుంకుమార్చనలు, స్వామివారికి అభిషేకాలు జరిగాయి. రాత్రి పార్వతీ దేవిని శ్రీ అన్నపూర్ణ దేవిగా, శ్రీ కన్యకా పరమేశ్వరి దేవిని శ్రీ ధాన్యలక్ష్మి దేవిగా అలంకరించారు. నాట్యాచార్య యేలేశ్వరపు పూర్ణచంద్రరావు ఆధ్వర్యంలో శ్రీ బాలా త్రిపుర సుందరి నత్య నికేతన్ విద్యార్థులు ప్రదర్శించిన కూచిపూడి నృత్య అంశాలు ఆకట్టుకున్నాయి. పంచ వాయిద్యాలతో నక్షత్ర హారతి, నీరాజన మంత్ర పుష్పాలు తీర్థప్రసాద్ వినియోగం జరిగాయి. ఆలయ పాలకవర్గ అధ్యక్షుడు మామిడి మురళీకృష్ణ, కార్యదర్శి మోటమర్రి వెంకట బాబాప్రసాద్, ఉపాధ్యక్షుడు సామా వెంకట లక్ష్మీ కాంతారావు, సహాయ కార్యదర్శి బైసాని హయగ్రీవరావు, కోశాధికారి ఉడత్తు శ్రీనివాసరావు కార్యక్రమాలను పర్యవేక్షించారు. **మొవ్వ:** కూచిపూడి నాట్యాచార్యుల ఇలవేలపైన శ్రీ బాలా త్రిపుర సుందరి దేవి శరన్నవరాత్రులు సందర్భంగా మూడవ రోజైన మంగళవారం గాయత్రీ దేవిగా యాత్రికులకు దర్శనమిచ్చింది. రామలింగేశ్వరునికి మహాన్యాస పూర్వక ఏకాదశి రుద్రాభిషేకాలు, చండీ హెూమాలు నిర్వహించారు.

కొత్తపల్లిలో...

మొవ్వలో...

ఇజ్రాయెల్ దాడులను ఆపాలని ధర్నా

ప్రజాశక్తి - విజయవాడ : పాలస్తీనాపై అమెరికా అండతో ఇజ్రాయెల్ సాగిస్తున్న సైనిక దాడులను తక్షణమే ఆపాలని డిమాండ్ చేస్తూ సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ ఆధ్వర్యంలో మంగళవారం ధర్నా చౌక్‌లో ధర్నా నిర్వహించారు. ఈ ధర్నాలో పార్టీ నగర నాయకులు పి.పద్మ, ఎ.రవిచంద్ర మాట్లాడుతూ పాలస్తీనా ప్రజలపై ఇజ్రాయెల్ సైనిక దాడులను తక్షణమే నిలిపి వేయాలని డిమాండ్ చేశారు. పాలస్తీనా భూభాగాన్ని ఆక్రమించి ప్రజలపై సైనికబడులు అమెరికా అండతో ఇజ్రాయెల్ సాగించడం దుర్మార్గమన్నారు.

విద్యార్థులకు కథల పోటీలు

ప్రజాశక్తి - విజయవాడ : ఎంజి రోడ్డు గవర్నర్‌పేటలోని ఠాగూర్ స్మారక గ్రంథాలయంలో మంగళవారం విద్యార్థులకు కథలు రాయడం, చదవటం పోటీలు నిర్వహిం చారు. ఈకార్యక్రమానికి గ్రంథాలయ సంస్థ ఉమ్మడి కృష్ణాజిల్లా చైర్‌పర్సన్ తిప్పరమల్లి జమల పూర్ణమ్మ హాజరయ్యారు. అనంతరం విజేతలకు బహుమతులు అందజేశారు. ఈకార్యక్రమంలో గ్రంథాలయ అధికారిణి కె.రమాదేవి, సిబ్బంది వై.ధనలక్ష్మి, జే.శంకర్, ఫణిబాబు పాల్గొన్నారు.

అన్నదానం ద్వారా మానవత్వం చాటాలి

ప్రజాశక్తి - విజయవాడ అర్బన్ : ఆకలితో అలమటించే అన్నార్తులకు, అనాథలకు, పేదలకు పట్టెడన్నం పెట్టే మానవత్వాన్ని అందరూ కలిగి ఉండాలని కష్ణా జిల్లా లయన్స్ క్లబ్ విద్యా విభాగం కమిటీ చైర్మన్ లయన్ ఎమ్మెస్ ఇమామ్ బాషా అన్నారు. మంగళవారం రామవరప్పాడు రింగ్ సెంటర్‌లో సి.వి.ఆర్.లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో నిర్వహించిన అన్నదాన కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా విచ్చేసి ప్రారంభించారు. క్లబ్ వైస్ ప్రెసిడెంట్ పి.వి.హనుమంతరావు, సెక్రటరీ ఎన్.శ్రీనివాసరావు, ట్రెజరర్ జి.నాగరాజు, జాయింట్ సెక్రటరీ వి.నరేంద్ర కుమార్, డైరెక్టర్లు పి.వెంకటరమణ, ఎన్.సాల్మన్‌రాజు, ఏ.వెంకట రమణారావు పాల్గొన్నారు. సుమారు 250 మందికి అన్నదానం చేశారు.

ప్రజలకు సంపూర్ణ ఆరోగ్యమే లక్ష్యం

కలెక్టర్ ఢిల్లీరావు, కమిషనర్ దినకర్, ఎంఎల్ఏ విష్ణు

ప్రజాశక్తి - విజయవాడ : ప్రతి వ్యక్తికి, ప్రతి గడపకు, ప్రతి గ్రామానికి నాణ్యమైన వైద్యం అందించడం ద్వారా ఆరోగ్యాంధ్రప్రదేశ్ దిశగా జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం చేపట్టినట్లు ఎన్‌టిఆర్ జిల్లా కలెక్టర్ ఎస్.ఢిల్లీరావు, విఎంసి కమిషనర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్, ప్లానింగ్ బోర్డు వైస్ చైర్మన్, శాసన సభ్యులు మల్లాది విష్ణు, వర్ధన్ అన్నారు. మంగళవారం నగరపాలక సంస్థ పరిధిలోని 59వ డివిజన్‌లోని 244వ సచివాలయం పరిధిలో ఎం.కే. బేగ్ స్కూల్, బూదాల ఆదాము కల్యాణ మండపం, సింగ్‌నగర్ లోని వైఎస్సార్ పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో నిర్వహించిన వైద్య శిబిరాన్ని వారు పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ ఢిల్లీరావు మాట్లాడుతూ జిల్లాలో ఇప్పటివరకు లక్ష మందికి పైగా ప్రజలు వైద్య సేవలను సద్వినియోగం చేసుకున్నారన్నారు. వీరిలో 95 వేల 790 మందికి పైగా ఉచిత మందులు కిట్లను పొందారని అన్నారు. 3,313 మంది గర్భిణీ స్త్రీలు, బాలింతలు, వైద్య సేవలను పొందన్నారు. కమిషనర్ స్వప్నిల్ దినకర్ మాట్లాడుతూ ఏఎన్ఎం, వాలంటీర్లు 'ఇంటింటికి వెళ్లి అనారోగ్య బాధితులను గుర్తించి క్యాంప్‌లపై అవగాహన కల్పిస్తున్నారన్నారు. ఎంఎల్ఏ మల్లాది విష్ణు వర్ధన్ మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా ఇంటి వద్దకే సూపర్ స్పెషాలిటి వైద్య సేవలు ప్రతి ఒక్కరికి అందేలా ముఖ్యమంత్రి జగనన్న ఆరోగ్య సురక్ష క్యాంప్ లను ఏర్పాటు చేశారన్నారు. అనంతరం శిబిరంలో వైద్య పరీక్షలు చేయించుకున్న వారికి కళ్ళజోళ్ళు, టిబి వ్యాధిగ్రస్తులకు ప్రభుత్వం అందిస్తున్న మెడికల్ కిట్ లను అందించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ అవుతు శ్రీ శైలజా రెడ్డి, 59వ డివిజన్ కార్పొరేటర్ మొహమ్మద్ షహీనా సుల్తానా, జిల్లా వైద్య శాఖ అధికారి డా. ఎం.సుహాసిని పాల్గొన్నారు.

కిట్లను అందిస్తున్న కలెక్టర్ ఢిల్లీరావు, కమిషనర్ దినకర్, ఎంఎల్ఏ విష్ణు, డిప్యూటీ మేయర్ శ్రీశైలజారెడ్డి, డిఎంహెచ్ సుహాసిని

229 సచివాలయాల్లో ఆరోగ్య సురక్ష శిబిరాలు : దినకర్

ప్రజాశక్తి - విజయవాడ : నగరపాలక సంస్థ కమిషనర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ మంగళవారం రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్దేశించిన జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంపై సమీక్ష నిర్వహించారు. నగరంలోని 229 సచివాలయాలలో జగనన్న ఆరోగ్య సురక్ష శిబిరాలు ఏర్పాటు చేసే విధంగా కృషి చేయాలని కమిషనర్ పేర్కొన్నారు. ఈకార్యక్రమంలో విఎంసి అదనపు కమిషనర్ (ప్రాజెక్ట్స్) కె.వి సత్యవతి, చీఫ్ మెడికల్ ఆఫీసర్ డా. పి.రత్నావళి పాల్గొన్నారు.

మూడో రోజూ ఉచిత వైద్య సేవలు

ప్రజాశక్తి - విజయవాడ అర్బన్ : ఎంజె నాయుడు సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ ఆధ్వర్యాన దుర్గగుడి వద్ద దసరా ఉత్సవాల మూడో రోజైన మంగళవారం కూడా ఉచిత వైద్య సేవలను అందించారు. ఎముకలు, కీళ్లు, నరాలు, కండరాల సమస్యలు, బిపి, షుగర్‌తోపాటు కీలకమైన ఎముకల అరుగుదల పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు అంజేశారు. హాస్పిటల్ ఫౌండేషన్ గౌరవ చైర్మన్ వావివాల రజనీకాంత శర్మ పర్యవేక్షణలో చేపట్టిన ఈ శిబిరంలో డాక్టర్ ఎంజె. నాయుడు, రవితేజ, వంశీకృష్ణ, గౌతమ్, నాగేశ్వర రావు, మహేష్ సేవలందించారు.

మొదటిపేజీ తరువాయి

శంకుస్థాపన జరిగి 14 ఏళ్లు..! నిర్మాణానికి ఇంకెన్నేళ్లు..!!

నిర్వహించాలని పిలుపునిచ్చారు. 2009 ఫిబ్రవరి 19న గుణదల ఫ్లైఓవర్ బ్రిడ్జికి శిలాఫలకం వేశారని, నేటికి 5354 రోజులు (14 ఏళ్ల 8 నెలలు) గడిచాయని అన్నారు. మూడు ప్రభుత్వాలు, ఐదుగురు ముఖ్యమంత్రులు మారారని, నాలుగు పిల్లర్లు వేసి సరిపెట్టారని విమర్శించారు. పదేళ్లపాటు ఎంఎల్ఏగా ఉన్న మల్లాది విష్ణు ఈ బ్రిడ్జి నిర్మాణంపై శ్రద్ధ పెట్టడం లేదన్నారు. ముఖ్యమంత్రి జగన్మోహనరెడ్డి విజయవాడ నగర అభివద్ధిని పూర్తిగా నిర్లక్ష్యం చేశారని విమర్శించారు. కనీసం మొండి పిల్లర్లతో ఉన్న ఫ్లైఓవర్ బ్రిడ్జిని కూడా పూర్తి చేయలేదన్నారు. ఎన్‌టిఆర్, కృష్ణా, ఏలూరు జిల్లాల ప్రజలు ఈ దారిలో రాకపోకలు సాగిస్తారని తెలిపారు. రైల్వే లైన్లు, బుడమేరు, ఏలూరు, రైవస్ కాల్వల మీదుగా సాగాల్సిన ఫ్లైఓవర్‌కు అతీగతీ లేకుండా పోయిందన్నారు. నగరానికి ఉత్తర ముఖ ద్వారంగా ఉన్న ఈ ప్రాంత అభివద్ధికి ఈ బ్రిడ్జి నిర్మాణం దోహనం చేస్తుందన్నారు. కానీ దాని నిర్మాణం జరక్కపోవడంతో ఇళ్ల నిర్మాణాలు కూడా సాగడంలేదన్నారు. అటు వెళుతున్న విద్యార్థులు, ఉద్యోగులు, కార్మికులతో ట్రాఫిక్ రద్దీ ఏర్పడుతోందన్నారు. 14 నిమిషాలకు రైల్వే గేటు పడి ప్రజలు నరకయాతన అనుభవిస్తున్నారని పేర్కొన్నారు. రైల్వే ట్రాక్‌పై వాహనాలు ఉండగానే రైళ్లు వచ్చి ప్రమాదాలు సంభవిస్తున్నాయని, ప్రజల ప్రాణాలకు భద్రత లేకుండా పోయిందని అన్నారు. ఈ ప్రాంతంలోనే అంధులు, బధిరుల పాఠశాలలు ఉన్నాయని, రైల్వే లైన్‌పై ప్రమాదం జరిగి ఒక అంధ విద్యార్థి మరణించాడని గుర్తుచేశారు. మరోవైపు బుడమేరు, ఏలూరు, రైవస్ కాల్వలపై ఉన్న పురాతన బ్రిడ్జిలు క్షీణదశలో ఉన్నాయన్నారను. వీటిపై రాకపోకలు సాగించకూడదని ఇంజినీరింగ్ నిపుణులు ఎప్పుడో నివేదికలు ఇచ్చారని అన్నారు. కానీ గత్యంతరం లేక వీటి పైనే రాకపోకలు సాగుతున్నాయని చెప్పారు. అంబులెన్స్, అత్యవసర వాహనాలు రావడానికి తీవ్ర ఆటంకాలు ఎదురవుతున్నాయన్నారు. 1.2 కిలోమీటర్ల పొడవున నిర్మించాల్సిన ఫ్లైఓవర్ నిర్మాణ వ్యయం తొలుత రూ.36 కోట్లుగా అంచనా వేశారని, నిర్మాణ జాప్యంతో వ్యయం రూ.60 కోట్లకు పెరిగిందని అన్నారు. ఈ నేపథ్యంలో ఫ్లైవోవర్ నిర్మాణం కోరుతూ స్థానిక ప్రజలందరూ పార్టీలకతీతంగా ఏర్పాటు చేసుకున్న ఫ్లైఓవర్ సాధన కమిటీ ఈనెల 26న మూడు వంతెనల వద్ద మహాధర్నా నిర్వహించాలని పిలుపునిచ్చింది. ఈ కార్యక్రమంలో గోవిందు, షకీలా, రామారావు, వసంతరావు, సురేష్, ఏసుబాబు బి.రమణారావు, కష్ణ, అజయ్, ప్రసన్న, చిన్నా, సాగర్, నాగేశ్వరరావు, కష్ణమూర్తి తదితరులు పాల్గొన్నారు.

టెం'డర్'

యంత్రాంగం ఆందోళన చెందుతోంది.

రూ.68 కోట్ల బిల్లులు పెండింగ్

జిల్లాలో 1500 కిలోమీటర్లకుపైగా ఉన్న ఆర్ అండ్ బి రహదారుల నిర్వహణలో భాగంగా ప్రతి ఏటా మరమ్మతులు, నూతన రహదారుల నిర్మాణాలు జరుగుతాయి. ఈపనులకు సంబంధించి రూ.68 కోట్ల బిల్లులు సుదీర్ఘకాలంగా నిలిచిపోయాయి. పనులు పూర్తయి ఏడాది కావస్తున్నా బిల్లులు చెల్లించకపోవడంతో కాంట్రాక్టర్లు ఆందోళన చెందుతున్నారు. తమ బిల్లులను వరుస క్రమంలో చెల్లించాలని కోరుతున్నారు. ఈ బిల్లులు చెల్లించిన తర్వాతే టెండర్లు దాఖలు, నూతన ఒప్పందాలు చేసుకోవాలని కాంట్రాక్టు సంస్థలు నిర్ణయించాయి. దీనిలో భాగంగానే తాజాగా టెండర్లు పూర్తయిన రహదారుల నిర్మాణ ఒప్పందాలకు కాంట్రాక్టు సంస్థ నిరాకరిస్తున్నట్లు తెలిసింది.

రూ.106 కోట్లతో ఏటిమొగ బ్రిడ్జికి టెండర్లు

ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి హామీల్లో భాగంగా నాగాయలంక మండలం ఏటిమొగ వద్ద బ్రిడ్జి నిర్మించాల్సి ఉంది. దీనికి సంబంధించి నాబార్డ్ రూ.106 కోట్ల గ్రాంటు విడుదల చేసింది. ఈబ్రిడ్జి నిర్మాణానికి ఆర్‌అండ్‌బి శాఖ తాజాగా టెండర్లు పిలిచింది. ఈనెల 25న ఈ టెండర్లను ఓపెన్ చేయనుంది. ప్రస్తుత పరిస్థితుల్లో కాంట్రాక్టు సంస్థలు ఈ బ్రిడ్జి నిర్మాణానికి ఏ మేరకు ముందుకు వస్తాయనేది చర్చనీయాంశంగా మారింది. నాబార్డ్ నుండి నిధుల లభ్యత ఉండటంతో ఈ బ్రిడ్జి నిర్మాణానికి సంబంధించిన బిల్లు చెల్లింపులకు ఆలస్యం అయ్యే అవకాశంలేదని అధికారులు చెబుతున్నారు.

NAME CHANGE

I, Sayyad Anees S/o Syed Jakavulla, R/o D.No. 6-194-3, K.C.P officers Colony, Vuyyuru, Krishna dt. A.P India - 521165. have changed my name from SAYYAD ANEES to SYED ANEES vide an affidavit dated 14-10-2023 before Notary.

IN THE COURT OF THE IV ADDL. JUNIOR CIVIL JUDGE, VIJAYAWADA, I.A. No. 439/2023 in I.A. No. 120/19 in O.S. No. 489/2019

Between :
M/s Lingamallu Silks, Rep by Prop : L.V. Sailesh Kumar ...... Petitioner
And
M/s Sri Gowri Sankara Cloth Stores, Rep by Prop: B.V. Appa Rao (died) and others .... Respondents

Respondents 2 to 4 :-
1) Balusu Venkata Ravamma W/o Narayana, Hindu, aged about 71 years (2nd Respondent)
2) Balusu Hemanth S/o Late Appa Rao, Hindu, aged about 12 years (3rd Respondent)
3) Balusu Harshita D/o Late Appa Rao, HIndu, aged about 10 years (4th Respondent)
(3&4 Respondents being minors represented by their parental Grand mother & Guardian i.e. 2nd Respondent)
Respondents 2 to 4 are residing at Near Gandhi Bomma, Main Bazar, Durgi - 522 612, Macherla, Guntur District.

Take notice that the above interlocatory Application (I.A.) petition is posted to 6-11-2023 and you are hereby inform to appear before the Hon□ble court on 6-11-2023 at 10-30 A.M. either inperson or through an advocate, if you fail to attend the Hon□ble court on that day the Petition will be disposed exparte against you.

(By order of the Hon□ble court)
Ch.Damodara Rao,
Advocate for Petitioner
Cell : 9393999545.

IN THE COURT OF THE IV ADDL. JUNIOR CIVIL JUDGE, VIJAYAWADA, I.A. No. 740/2023 in I.A. No. 120/2019 in O.S. No. 489/2019

Between :
M/s Lingamallu Silks, Rep by Prop : L.V. Sailesh Kumar ...... Petitioner
And
M/s Sri Gowri Sankara Cloth Stores, Rep by Prop: B.V. Appa Rao (died) and others .... Respondents

Respondents 2 to 4 :-
1) Balusu Venkata Ravamma W/o Narayana, Hindu, aged about 71 years (Respondent No.2)
2) Balusu Hemanth S/o Late Appa Rao, Hindu, aged about 12 years (Respondent No.3)
3) Balusu Harshita D/o Late Appa Rao, HIndu, aged about 10 years (Respondent No.4)
(3&4 Respondents being minors represented by their parental Grand mother & Guardian i.e. 2nd Respondent)
Respondents 2 to 4 are residing at Near Gandhi Bomma, Main Bazar, Durgi - 522 612, Macherla, Guntur District.

Take notice that the above interlocatory Application (I.A.) petition is posted to 6-11-2023 and you are hereby inform to appear before the Hon□ble court on 6-11-2023 at 10-30 A.M. either inperson or through an advocate, if you fail to attend the Hon□ble court on that day the Petition will be disposed exparte against you.

(By order of the Hon□ble court)
Ch.Damodara Rao,
Advocate for Petitioner
Cell : 9393999545.

మహారాజశ్రీ రెంట్ కంట్రోల్ కోర్టు - కమ్ - నాల్గవ అదనపు జూనియర్ సివిల్‌జడ్జి వారి కోర్టు, విజయవాడ
I.A. No. 214/2023 in R.C.C. No. 2/2019

Between :
Dr.C.Sailaja ...Petitioner / 3rd Party / Proposed 2nd Respondent
And
1) Smt. Dhulipala Lakshmi Susesla (Petitioner)
2) Dr.Potturi Ranganadh (Respondent) .... Respondents.

టు : రెస్పాండెంట్ నెం.2 :
డాక్టర్ పొట్టూరి రంగనాథ్, తండ్రి : పుల్లయ్య, క్లినిక్ అడ్రస్ : డోర్ నెం. 29-28/1-7, కోవెలమూడి వారి వీధి, సూర్యారావుపేట, విజయవాడ- 520002.

ఇందలి పిటీషనరు I.A. No. 214/2023 నెంబరు పిటీషన్‌ను RCC No. 2/2019 నందు తనను రెండవ రెస్పాండెంట్‌గా చేర్చుట కొరకు దాఖలు చేసియున్నారు. సదరు పిటీషన్ 2వ రెస్పాండెంట్ హాజరు నిమిత్తం ది. 07-11-2023 వ తేదీన వాయిదా కలదు. కావున ఇందలి 2వ రెస్పాండెంట్ ది. 07-11-2023వ తేదీ ఉదయం 10-30 గం.లకు పై కోర్టువారి ఎదుట హాజరై వారి అభ్యంతరములు తెలియజేసుకొనవలెను. లేనియెడల మీ పరోక్షమున తీర్మానం జరుగునని ఇందుమూలంగా తెలియజేయటమైనది.

(కోర్టు వారి ఆదేశంతో)

అల్లం పద్మనాభం,
అడ్వకేట్ ఫర్ పిటీషనర్,
విజయవాడ.
విజయవాడ
తేది :18-10-2023

IN THE COURT OF THE HON□BLE II ND ADDL. SENIOR CIVIL JUDGE AT VIJAYAWADA.
E.P.No. 150/2019 in O.S. No. 567/2016

Between :
Smt. Dhulipala Vijaya Lakshmi... DHR
And
Smt. Chitta Lalitha Tripura Sundari & others ... JDRs

పై నెంబరు EP లో JDR□s తాలూకు E.P. షెడ్యూలు దాఖలా ఈ క్రింది షెడ్యూలు ఆస్తి సదరు దావా బాకీ క్రింది ఈ క్రింది షెడ్యూలు ఆస్తిని ది. 10-11-2023 తేదీన ఉదయం 10-30 గం.ల నుండి పై కోర్టువారి యెదుట బహిరంగంగా వేలము వేయబడును. కావున ఆసక్తి గల పాటదారులు వేలము పాటలో పాల్గొని వేలము షరతులకు లోబడి పాడుకొనవచ్చును. కావున యావన్మందికి తెలియజేయడమైనది.

A-Schedule : Unspecified extent of 24 Sq. Yards out of total extant 260 Sq.yards in R.S. No. 61/1, Assessment No.11999, bearing D.No. 21-1-51 of Mutyalampadu, Vijayawada Municipal Corporationwith the limits of Vijayawada SRO being bounded by :
East : 2 Sq.Yards with Passage
South : Municipal Road, call as Alluri Seetha Rama Raju Road,
West : Wall of Sagi Suryanarayana Raju.
North : Property of Datla Anasuyamma

B-Schedule : Residential Flat in First Floor bearing No FF-A, having Plint area of 574.5 Sq.Ft. in □BHAVYA RESIDENCY□ built in above schedule-A site bearing Door No. 21-1-51, being bounded by
East : Common Carridor
South : Flat No. □B□ in First Floor,
West : Open to Sky
North : Property of Datla Anasuyamma

(శ్రీ కోర్టువారి ఉత్తర్వుల ప్రకారం)

DHR Value : 9,00,000/-
Ammen Value : 12,00,000/-
వేలము తేది : 10-11-2023
Further Hearing on : 17-11-2023

Dt: 17-10-2023

U.R.P. Srinivas,
Advocate,
F-1, Ankur Complex, Governorpet,
Vijayawada- 520002.
Ph : 99480 84906

ఆరోగ్యాంధ్రప్రదేశ్ సాధనే లక్ష్యం : జోగి

బంటుమిల్లిలో మాట్లాడుతున్న మంత్రి జోగి రమేష్

పమిడిముక్కలలో...

ప్రజాశక్తి-బంటుమిల్లి: రాష్ట్రాన్ని ఆరోగ్యాంధ్రప్రదేశ్‌గా మార్చాలన్నదే సిఎం జగన్ లక్ష్యమని రాష్ట్ర గృహ నిర్మాణ శాఖ మంత్రి జోగి రమేష్ అన్నారు. బంటుమిల్లి మండలం నాగేశ్వరరావుపేట గ్రామంలో జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరాన్ని మంగళవారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామగ్రామాన నిర్వహిస్తోన్న వైద్య శిబిరాలకు విశేష స్పందన లభిస్తోందన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో స్వర్ణ భారతి, ఎమ్మార్వో మోరాల సత్యనారాయణ, ఎంపీపీ వెలివిల చిన్నబాబు, జడ్పిటిసి మలిశెట్టి వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు. ఈ వైద్య శిబిరంలో 674 మందికి పరీక్షలు నిర్వహించి మందులు అందజేశారు. **గన్నవరం:** ఆముదాలపల్లి గ్రామంలోని మండల పరిషత్ ఉన్నత పాఠశాలలో ఆముదాలపల్లి గ్రామ సర్పంచ్ డొక్కు వెంకట రమణమ్మ , కొయ్యగూరపాడు గ్రామ సర్పంచ్ కె.మాధవి శిబిరాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో జి.ఎస్.వి శేషగిరిరావు, సుగుణవతి తదితరులు పాల్గొన్నారు. **చల్లపల్లి:** రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని పేదలు సద్వినియోగం చేసుకోవాలని తహసిల్దార్ కే.గోపాలకష్ణ సూచించారు. మంగళవారం చల్లపల్లి మండలం మంగళాపురంలో ఆరోగ్య సురక్ష కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో సర్పంచులు డొక్కు నాగేశ్వరరావు, గొరిపర్తి సురేష్ బాబు, వైస్ ఎంపీపీ పిట్టు వెంకటేశ్వరమ్మ, పిఎసిఎస్ చైర్పర్సన్ నాగిరెడ్డి, ఎంపీటీసీ మేకా బంగారు బాబు పాల్గొన్నారు. **గుడ్లవల్లేరు**: మండలంలోని కూరాడ గ్రామంలోని ప్రతిభ విద్యాలయం నందు "జగనన్నఆరోగ్య సురక్ష" కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ శిబిరంలో కూరాడ గ్రామం నుండి వచ్చిన ప్రజల వారి ఆరోగ్య సమస్యలను పరిశీలించి 607 మందికి అవసరమగు వైద్య పరీక్షలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ సభ్యులు కొండ దాసు వీర వెంకట ప్రభాకర్ రావు, గ్రామ స్పెషల్ ఆఫీసర్ దిలీప్ కుమార్ తాసిల్దార్ అబ్దుల్ రెహమాన్ మస్తాన్, ఎంపీడీవో దారపు శ్రీనివాస్, డిప్యూటీ తాసిల్దార్ కనకదుర్గ పాల్గొన్నారు. **కోడూరు:** కోడూరు-1 సచివాలయం జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని కోడూరు మండలం ప్రజా ప్రతినిధులు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కోడూరు సర్పంచ్ వెన్న షైనీ, ఎంపీపీ కొండవీటి వెంకట కుమారి, మండల పరిషత్ అధికారి ఆర్ శ్రీనివాసరావు, తాసిల్దార్ ఎస్ కె లతీఫ్ పాషా, కోడూరు పిఎసిఎస్ అధ్యక్షులు పరిశె మాధవరావు, ఎంపీటీసీ సభ్యులు బడే హేమ గంగాధర్ రావు తదితరులు పాల్గొన్నారు. **గన్నవరం:** జగనన్న సురక్షతో పేదల ముంగిటికే వైద్యం వస్తుందని ఏఎంసీ చైర్మన్ అంజనీకుమారి అన్నారు. అద్దంపూడి గ్రామంలో మంగళవారం జగనన్న సురక్ష శిబిరాన్ని ఆమె ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ అనగాని రవి, సర్పంచ్ కంచర్ల చిన్న, ఇతర ప్రజాప్రతినిధులు అధికారులు పాల్గొన్నారు. **పమిడిముక్కల:** వైయస్ జగన్మోహన్ రెడ్డి నవరత్నాలతో సంక్షేమ కార్యక్రమాలు అభివృద్ధి పథంలో నడిపిస్తున్నారని ప్రజాప్రతినిధులు అన్నారు. మండలంలోని అలినాకిపాలెంలో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో గౌడ కార్పొరేషన్ డైరెక్టర్ సొంటి వెంకటేశ్వరావు, మండల ఉపాధ్యక్షులు కొడమంచిలి మహేష్ తదితరులు పాల్గొన్నారు. **హనుమాన్‌జంక్షన్:** జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంతో మెరుగైన వైద్యం అందిస్తూ వైద్య రంగ చరిత్రలోనే ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి సరికొత్త అధ్యాయం సృష్టించారని రాష్ట్ర నాటక రంగ డైరెక్టర్ నక్కగాంధీ అన్నారు. బాపులపాడు మండలం బొమ్ములూరు గ్రామంలో నిర్వహించిన ఆరోగ్య సురక్ష వైద్య శిబిరాన్ని సర్పంచ్ కాటూరు విజయభాస్కర్, ఎంపీపీ యరగొర్ల నగేష్, జెడ్పీటీసీ కొమరవల్లి గంగాభవాని, యర్రం శెట్టి రామాంజనేయులు ప్రారంభించారు. 423 మందిని పరీక్షించి అవసరమైన వారికి మందులు అందజేశారు. ఈ కార్యక్రమంలో తిప్పనగుంట పిఎసిఎస్ అధ్యక్షులు, మూల్పూరు ప్రభుకాంత్, నన్నపనేని చలపతి, ఎంపీటీసీ శిరీష, ఉప సర్పంచ్ గరికిపాటి నాగలక్ష్మి పాల్గొన్నారు.

అర్బన్ హెల్త్ సెంటర్ ప్రారంభం

ప్రజాశక్తి-మచిలీపట్నం రూరల్: మచిలీపట్నం 31 డివిజన్ శారదనగర్ లో నూతనం గా నిర్మించిన అర్బన్ హెల్త్ సెంటర్ జిల్లా జాయింట్ కలెక్టర్ అపరాజిత సింగ్, స్తానిక శాసనసభ్యుడు పేర్ని వెంకట్రామయ్య (నాని) మంగళవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా నాని మాట్లాడుతూ ఈ అర్బన్ హెల్త్ సెంటర్ నిర్మాణానికి రూ.80 లక్షలు నిధులు కేటాయించడం జరిగిందనీ తెలిపారు.ఆనంతరం 31వ వార్డుకు సంబందించి జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమము నిర్వహించి ప్రజలకు ఉచిత వైద్య పరీక్షలు, కంటి పరీక్షలు నిర్వహించి, ఉచితముగా మందులు పంపిణి చేశారు.

ఈ కార్యక్రమంలో మేయర్ శ్రీమతి చిటికిన వెంకటేశ్వరమ్మ, డిప్యూటీ మేయర్లు శీలం నాగ కుసుమ రాణి, శ్రీమతి మాడపాటి విజయలక్ష్మీ యంద్రపాటి నాగేశ్వరరావు, వై.సి.పి.నాయకులు పాల్గొన్నారు.

రమేష్‌చంద్‌కు నివాళి

ప్రజాశక్తి-గన్నవరం: గన్నవరం ఎమ్మెల్యే కార్యాలయంలో ఎమ్మెల్యే వంశీమోహన్ తండ్రి, యూటీఎఫ్ నాయకులు వల్లభనేని రమేష్ చంద్ 8వ వర్ధంతి కార్యక్రమం మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా రమేష్ చంద్ చిత్ర పటానికి ఎంపిపి అనగాని రవి, జెడ్పీటీసీ సభ్యురాలు అన్నవరపు ఎలిజబెత్ రాణి, నాటక అకాడమీ డైరెక్టర్ నక్కా గాంధీ, జెడ్పీ కో ఆప్షన్ సభ్యులు ఎండీ. గౌసాని, పలువురు నేతలు పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు. ఉపాధ్యాయుడిగా, యూటిఎఫ్ నాయకుడిగా ఆయన విద్య రంగానికి చేసిన సేవలను స్మరించుకున్నారు. పార్టీ నాయకులు పడమట సురేష్, మేచినేని బాబు, కైలే శివకుమార్, మెండెం రాంబాబు, షేక్ కరిముల్లా పాల్గొన్నారు.

కాలువలో పడి వ్యక్తి గల్లంతు

ప్రజాశక్తి-అవనిగడ్డ: అవనిగడ్డ సమీపంలోని సీతా లంక వద్ద శనివారం ఇరువురు బాలురు స్నానానికి గల్లంతైన సంఘటన మరొక ముందే పులిగడ్డ ఆక్విడెక్టు వద్ద మరో వ్యక్తి కుడిపూడి భాస్కరరావు (45) స్నానానికి దిగి గల్లంతైన సంఘటన మంగళవారం ఉదయం చోటు చేసుకుంది. కోనసీమ జిల్లా రావులపాలెం మండలం మల్లాయి దొడ్డికి చెందిన కుడిపూడి భాస్కరరావు కట్ట లక్ష్మణుడు కంద దుంప తోవ్వేందుకు పులిగడ్డ సమీపంలో పనులకు వచ్చారు. వారు ఇరువురు మంగళవారం ఉదయం ఆక్విడెక్టు వద్ద కాలువలో స్నానం చేసేందుకు దిగగా నీటి ఒరవడికి భాస్కరరావు గల్లంతు కాగా మరో వ్యక్తి లక్ష్మణుడను స్థానికులు రక్షించారు. దీనితో లక్ష్మణుడు ప్రాణాలతో బయటపడగా భాస్కరరావు మాత్రం కాలువలో కొట్టుకుపోయాడు విషయం తెలుసుకున్న ఫైర్ సిబ్బంది హుటాహుటిన సంఘటన స్థలానికి చేరుకొని గజ ఈతగాళ్లను రప్పించి గాలింపు చేపట్టారు. మంగళవారం సాయంత్రం వరకు గల్లంతైన భాస్కర్ రావు జాడ తెలియలేదు. బాగా భాస్కరావు భార్య ఆరు నెలల క్రితం మరణించగా ఇరువురు కుమార్తెలు ఉన్నారు. వారిరువురికి వివాహాలు చేసినట్లు బంధువులు తెలిపారు.

మానికొండలో 'చదవడం మాకిష్టం'

ప్రజాశక్తి-గన్నవరం: దసరా పండుగ సెలవల్లో భాగంగా ఉంగుటూరు మండలంలోని మానికొండ శాఖా గ్రంథాలయంలో గత మూడు రోజులుగా చదవటం మాకిష్టం కార్యక్రమాలు కొనసాగుతున్నాయి. గ్రంథాలయ ఉద్యోగి ఎల్.హరికష్ణ పిల్లలతో చదివించే కార్యక్రమాలను ఏర్పాటు చేస్తున్నారు. విద్యార్థినీ విద్యార్థులు ఆయా కార్యక్రమాల్లో ఉత్సాహంగా పాల్గొంటున్నారు. విద్యార్థులతోనే కథలు చెప్పించడం, చదివించడం, తెలుగు పదాలను రాయించటం, చిత్రలేఖనం వంటి కార్యక్రమాలు కొనసాగుతున్నాయి. ప్రతిరోజూ 25 నుంచి 30 మంది వరకూ విద్యార్థినీ విద్యార్థులు పాల్గొంటున్నారు.

వైసిపిది నిరంకుశ పాలన : టిడిపి

ప్రజాశక్తి-హనుమాన్ జంక్షన్: శాంతియుతంగా నిరసన తెలియజేయడం కూడా తప్పనే విధంగా నిరుకుశపాలన సాగిస్తూ, అర్ధరాత్రి ఆరెస్టతో ప్రజాస్వామ్యాన్ని వైసీపీ ప్రభుత్వం ఆపహాస్యం చేస్తోందని బీసీసెల్ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి చెన్నుబోయిన శివయ్య ఆగ్రహం వ్యక్తం చేశారు. కె.సీతారాంపురంలో శివయ్య స్వగృహంలో సోమవారం అర్ధరాత్రి పోలీసులు నోటీసు జారీ చేసి గృహ నిర్బంధంలోకి తీసుకున్నారు. చలో బీసీ రాజమహేంద్రవరం కార్యక్రమానికి ఆనుమతి లేదంటూ నోటీసులు జారీ చేయడం బీసీలపు అణగదొక్కటమేనంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. అక్రమ కేసులు, అక్రమ అరెస్లలు తప్పు రాష్ట్రాభివద్ధికి, బీసీలకు వైసీపీ చేసిందేమిటంటూ ఆయన ప్రశ్నించారు. ఆక్రమ కరిన్లతో ప్రజాగ్రహాన్ని ఆపలేరని త్వరలోనే నియంత పాలన సాగిస్తున్న వైసీపీకి తగిన గుణపాఠం చెపుతామన్నారు.

మండలి వెంకటరమణ విడుదల

ప్రజాశక్తి-అవనిగడ్డ: టిడిపి జిల్లా ఉపాధ్యక్షులు మండలి వెంకటరమణ గత రాత్రి నాగాయలంక కొల్లు రవీంద్రను పరామర్శించేందుకు వెళ్లగా ఆయనను కూడా అదుపులోకి తీసుకొని ఉంగుటూరు పోలీస్ స్టేషన్‌కు తరలించారు. సోమవారం అర్ధరాత్రి మూడు గంటల పాటు హైడ్రామా అనంతరం వెంకట్ రామ్ ను విడిచిపెట్టడంతో అవనిగడ్డ నియోజకవర్గంలోని ఆ పార్టీ శ్రేణులు ఊపిరి పీల్చుకున్నాయి. ఈ సందర్భంగా మంగళవారం మండల అధ్యక్షులు యాసం చిట్టిబాబు ఆధ్వర్యంలో నాయకులు వెంకటరమణను ఆయన స్వగహం వద్ద పరామర్శించి సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా చిట్టిబాబు మాట్లాడుతూ ప్రతిపక్షాలే లక్ష్యంగా అధికార పార్టీ దుర్వినియోగానికి పాల్పడుతుందని విమర్శించారు. ఈ కార్యక్రమంలో నాగాయలంక మోపిదేవి కోడూరు చల్లపల్లి మండల అధ్యక్షులు మెండు లక్ష్మణరావు, నడకుదుటి జనార్ధన్‌రావు, బండే శ్రీనివాసరావు, మోర్ల రాంబాబు, బావ దేవరపల్లి, సర్పంచ్ మండలి ఉదయ్‌భాస్కర్, అన్నపురెడ్డి లక్ష్మణరావు పాల్గొన్నారు.

రోడ్డుపై ప్రమాదకరంగా గొయ్యి

ప్రజాశక్తి-ఉయ్యూరు: స్థానిక బస్టాండ్ సెంటర్ సమీపాన తోట్లవల్లూరు రోడ్డులో ఏర్పడిన గుంత ప్రమా దకరంగా ఉండగా వాహనాలు నడిపేవారు భయాందోళన చెందుతున్నారు. పుల్లేరు కాల్వ నుండి కపిళేశ్వరపురం వెళ్లే పంటకాల్వ చానల్ కల్వర్టు మధ్యంలో అఘాదం ఏర్పడి నెలలు గడుస్తున్నా అధికారులు పట్టించుకోవడంలేదు. ప్రమాదకరంగా ఉన్న గుంత లో స్థానికులు పాత ఇనుపరేకు, చెట్టుకొమ్మ ఉంచి ప్రమాద సూచికను తెలియజేసేలా ఏర్పాటుచేశారు. బస్ స్టాండ్ సెంటర్ వైపునుండి ఉయ్యూరులో పుల్లేరు కాల్వ కట్ట వెంబడి ఉన్న ప్రాంతాలతో పాటు తోట్లవల్లూరు మండల పరిధిలో గ్రామాలకు వెళ్లే వాహనాలు, ఇసుక టిప్పర్లు, ప్రైవేట్ విద్యాసంస్థల బస్సులతో రద్దీగా ఉండే ఈరోడ్డులో గుంత ఏర్పడి ప్రమాదకరంగా ఉన్నా అధికారులు పట్టించుకోవడం లేదని స్థానికులు దోళన చెందుతున్నారు. అధికారులు మరమ్మతులు చేపట్టాలని కోరుతున్నారు.

'రైతులకు సులభంగా గుర్తింపు కార్డులివ్వాలి'

ప్రజాశక్తి-గన్నవరం: భూ యాజమాని లిఖిత పూర్వకంగా కౌలు ఒప్పంద పత్రం ఇస్తే గుర్తింపు కార్డులు ఇస్తామని అనడం సరికాదని సీపీఐ కార్యదర్శి పెద్దు వాసుదేవరావు అన్నారు. మంగళవారం గన్నవరం సీపీఐ కార్యాలయంలో సీపీఐ కార్యవర్గ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా వాసుదేవరావు మాట్లాడుతూ రాష్ట్రంలో 32 లక్షలు కౌలు రైతులు ఉంటేజగన్ ప్రభుత్వం 26 లక్షలు కుదించి గుర్తింపు కార్డులు ఇవ్వటం దారుణం అన్నారు. స్టాండర్డ్ ఆఫ్ రేషన్ ప్రొసీజర్ లో పేర్కొన్న రైతులకు పంట రుణాలు అందటం లేదన్నారు. రైతులందరికీ స్కేల్ ఆఫ్ ఫైనాన్స్ ప్రకారం పంట రుణాలు ఇచ్చి ఆదుకోవాలని డిమాండ్ చేశారు. భూమిలేని కౌలు రైతులందరికీ రైతు భరోసా ఎకరానికి పెట్టుబడి సాయం రూ.10 వేలు ఇవ్వాలని కౌలు గుర్తింపు కార్డు లేని వారికి ఈక్రాప్ బుకింగ్ చేసి పంట బీమా పథకం వర్తింప చేయాలన్నారు. 60 సంవత్సరాలు దాటిన ప్రతి కౌలు రైతుకు నెలకు పదివేల రూపాయలు పెన్షన్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. కరువు ప్రాంతాలను గుర్తించి కరువు మండలాలుగా ప్రకటించి ఎకరాకు 50 వేలు నష్టపరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు. ఈ క్రాప్ నమోదు చేసిన కౌలు రైతులకు సెల్ఫ్ డిక్లేషన్ తో ఈ క్రాఫ్ట్ బుకింగ్ చేసి పంటల భీమా పథకం వర్తింపచేయాలన్నారు. ప్రకతి విపత్తుల వచ్చి పంటలు నష్టపోయినప్పుడు కౌలు రైతులకు సబ్సిడీ, భీమా పరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కార్యవర్గ సభ్యులు రైతు నాయకులు ముక్కామల ఉమామహేశ్వరావు, పెద్దు వెంకటరత్నం, కట్టవరపు విజయరావు, బండారు లక్ష్మయ్య, చాగంటిపాటి వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు

19న ఒపిఎస్ కోరుతూ యుటిఎఫ్ దీక్షలు

ప్రజాశక్తి-అవనిగడ్డ: జిపిఎస్, సిపిఎస్‌లు రద్దుచేసి ఒపిఎస్‌ను పునరుద్ధరించాలని డిమాండ్ చేస్తూ యుటిఎఫ్ ఆధ్వర్యంలో నిరవధిక నిరాహార దీక్షలు ప్రారంభిస్తున్నట్లు ఆ సంఘం జిల్లా అధ్యక్షులు బి కనకారావు తెలిపారు. మంగళవారం యుటిఎఫ్ కార్యాలయం వద్ద సంఘ సమావేశం నిర్వహించారు.కనకారావు మాట్లాడుతూ జిల్లా కేంద్రమైన మచిలీపట్నం యుటిఎఫ్ కార్యాలయంలో 19న ఉదయం 9 గంటల నుండి నిరవధిక నిరాహార దీక్షలు ప్రారంభమవుతాయని చెప్పారు. యుటిఎఫ్ సభ్యులు పెద్ద ఎత్తున తరలివచ్చి ఈ దీక్షలో పాల్గొని సంఘీభావం తెలుపవలసిందిగా పిలుపునిచ్చారు. తాము అధికారంలోకి రాగానే సిపిఎస్ రద్దు చేసి వారం రోజుల్లో ఓపిఎస్‌ను పునరుద్ధరిస్తామని చెప్పిన నేటి ముఖ్యమంత్రి జగన్ ఉద్యోగ ఉపాధ్యాయులను దగా చేసి జిపిఎస్ అనే మరో భూతాన్ని తీసుకొచ్చారన్నారు. ఇది సిపిఎస్‌కు ప్రతిరూపమేనని ఓపిఎస్‌కు ఏమాత్రం సరితూగదని అన్నారు. పెన్షన్ బిక్ష కాదు ఉద్యోగుల హక్కు అన్నారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం స్పందించి జిపిఎస్‌ను రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలని లేనిపక్షంలో రానున్న ఎన్నికల్లో తగిన మూల్యం చెల్లించుకోక తప్పదని హెచ్చరించారు ఈ కార్యక్రమంలో అవనిగడ్డ మండల శాఖ అధ్యక్ష కార్యదర్శులు కే జీవేంద్రరావు. ఎన్ శ్రీకాంత్, మోపిదేవి ప్రధాన కార్యదర్శి ఎన్ఎన్ స్వామి, సింహాద్రి శ్రీనివాసరావు, కొండవీటి అశోక్ తదితరులు పాల్గొన్నారు

మాట్లాడుతున్న యుటిఎఫ్ నాయకులు

'వర్గీకరణ బిల్లును పార్లమెంట్‌లో ప్రవేశపెట్టాలి'

ప్రజాశక్తి హనుమాన్ జంక్షన్: ఎస్‌సి వర్గీకరణపై పాలక పార్టీలన్నీ మాటిచ్చి మోసం చేశాయని, రాబోయే శీతాకాలపు పార్లమెంట్ సమావేశాల్లో ఎస్సీ వర్గీకరణ బిల్లును ప్రవేశపెట్టకపోతే మాదిగల ఆగ్రహానికి గురౌతారని జిల్లా మహాజన కో- కన్వీనర్ అయినంపూడి ఆశీర్వాదం హెచ్చరించారు. మల్లవల్లి నుండి మంగళవారం ప్రారంభించిన సంఘీభావ పాదయాత్రను ఆయన ప్రారంభించి పాల్గొన్నారు. పార్లమెంట్లో ఎస్సీ వర్గీకరణ బిల్లు ప్రవేశపెట్టాలని డిమాండ్ చేస్తూ ఎమ్మార్పీయస్ వ్యవస్థాపకుడు మందకష్ణ మాదిగ ఆధ్వర్యంలో నవంబరు 7వతేదీన మాదిగల విశ్వరూపమహాసభ జరుగునున్నదని మన హక్కుల సాధనకై ప్రతి ఒక్కరూ పాల్గొనాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జెమి, తొమ్మండ్రు సుబ్రమణ్యం, నిమ్మకూరి ప్రసాద్, చీలీ బాబు, పాలిపాక కృష్ణ, ముల్లంగి విజయ్ తదితరులు పాల్గొన్నారు.

22, 29 తేదీల్లో ఫిట్జీ పరీక్ష

ప్రజాశక్తి - ఎడ్యుకేషన్ : విద్యార్థులను పోటీ పరీక్షలలో రాణించే విధంగా ప్రోత్సహించేందుకుగాను ఫిట్జీ ఆధ్వర్యంలో ఈనెల 22, 29 తేదీలతలో బిగ్ బ్యాంగ్ ఎడ్జ టెస్టును నిర్వహిస్తున్నట్లు ఫిట్జీ విజయవాడ సెంటర్ ప్రతినిది రాజేష్.ఎం. తెలిపారు. ఈ సందర్భంగా ఫిట్జీ కళాశాలలో ఏర్పాటుచేసిన సమావేశంలో వివరాలను తెలియచేశారు. ఆఫ్‌లైన్‌లో పరీక్ష జరుగుతుందన్నారు. ఐదవ తరగతి నుండి 11వ తరగతి విద్యార్థులు పరీక్ష రాయవచ్చని తెలిపారు. జెఈఈ మెయిన్, జెఈఈ అడ్వాన్స్, బిట్‌శాట్, ఒలింపియా డ్‌లు, టెన్త్, ట్వెల్త్ బోర్డులు, జూనియర్ ఒలంపియాడ్‌లు వంటి ప్రతిష్టాత్మకమైన పరీక్షలలో విద్యా ర్థులు రాణించడానికి ఈపరీక్ష ఉపయోగపడుతుందని తెలి పారు. వివరాలకు ఫిట్జీ సెంటర్లలో సంప్రదించవచ్చని తెలిపారు.

ఉపాధి నాణ్యతపై శిక్షణ

ప్రజాశక్తి - ఎడ్యుకేషన్ : ఐటిఐ విద్యార్థులకు ఎంప్లాయిబిలిటీ స్కిల్స్, ఐటి నైపుణ్యంపై శిక్షణ ఇచ్చేం దుకు బెంగుళూ రుకు చెందిన వాద్వాని ఫౌండేషన్ సంస్థతో అవగాహనా ఒప్పందం కుదుర్చుకున్నట్లు ఉపాధి శిక్షణా శాఖ డైరెక్టర్ బి.నవ్య తెలిపారు. ఈ సందర్భంగా నగరంలోని ఉపాధి శిక్షణా కార్యక్రమంలో జరిగిన కార్యక్రమంకలో అవగాహనా ఒప్పం దం కుదుర్చుకున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా నవ్య మాట్లాడుతూ తొలి దశలో 40 ప్రభుత్వ ఐటిఐ విద్యార్థులకు ఉచితంగా శిక్షణ ఇవ్వనున్నట్లు తెలిపారు. విద్యార్థుల్లో నైపుణ్యం పెంపొందించేందుకు ఐటిఐ సంస్థ వివిధ కార్యక్ర మాలను నిర్వహిస్తుందన్నారు. ఈ ఒప్పంద కార్యక్రమంలో జాయింట్ డైరెక్టర్ జి.బాల సుబ్ర హ్మణ్యం, జాయింట్ డైరెక్టర్ ఎస్.సత్యనారాయణ అధ్యాపకులు పాల్గొన్నారు.

నోటి సంరక్షణపై అవగాహన

ప్రజాశక్తి - హెల్త్ యూనివర్శిటీ : నోటి సంరక్షణపై అవగాహన కల్పించి, తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి తెలియచేసేందుకుగాను ఇండియన్ డెంటల్ అసోసియేషన్ (ఐడిఎ)తో సెన్సొడైన్ సంయుక్తంగా వివిధ కార్యక్రమాలను నిర్వహిస్తుందని సంస్థ రీజనల్ ప్రతినిధి కె.రాజశేఖర్ ఒక ప్రకటనలో తెలిపారు. ప్రపంచ దంత వైద్యుల దినోత్సవం సందర్భంగా నోటి సంరక్షణ గురించి తెలియచేస్తున్నామని తెలిపారు. ప్రధానంగా దంత వైద్యులు ఇప్పటికే అనేక కార్యక్రమాలను నిర్వహిస్తున్నారని, తమతో కలిసి మరిన్ని విస్తృతస్థాయిలో కార్యక్రమాలను నిర్వహించి ప్రజలకు అవగాహన కల్పిస్తున్నామని తెలిపారు.

బాలికల సింగిల్స్ తమిళనాడుకు బంగారు పతకం

బాలుర విభాగంలో నిపున్‌కు సింగిల్స్ టైటిల్

ప్రజాశక్తి - విజయవాడ అర్బన్ : విజయవాడలోని ఇందిరాగాంధీ మున్సిపల్ కార్పొరేషన్ (ఐజీఎంసీ) స్టేడియంలో జరుగుతున్న 18వ జూనియర్ నేషనల్ సాఫ్ట్ టెన్నిస్ బాలురు, బాలికల టోర్నమెంట్‌లో తమిళనాడు క్రీడాకారులు సింగిల్స్, డబుల్స్ విభాగాల్లో తమ విజయాల పరంపరను కొనసాగించారు. మంగళవారం జరిగిన జూనియర్ బాలికల విభాగంలో తమిళనాడు బాలికలు బంగారు, రజత, కాంస్య పతకాలను కైవసం చేసుకోగా, అదే విభాగంలో ఆంధ్రప్రదేశ్‌కు చెందిన జూనియర్ బాలిక ముత్యాల భావన కాంస్య పతకాన్ని గెలుచుకోవడం గమనార్హం. బాలికల సింగిల్స్ ఫైనల్స్‌లో తమిళనాడుకు చెందిన సాధన మరియు నరుముగై పోరాడారు. సాధన 3-1 సెట్లలో తన స్నేహితురాలు నరుముగైని ఓడించి జూనియర్ నేషనల్ సాఫ్ట్ టెన్నిస్ సింగిల్స్ టైటిల్‌ను కైవసం చేసుకుంది.

టెన్నిస్ ఆడుతున్న క్రీడాకారులు

ఫలితాలు: బాలికల ఫైనల్స్: సాధన (తమిళనాడు) నరుముగై (తమిళనాడు)పై 3-1, సెమీ ఫైనల్స్: సాధన (తమిళనాడు) 3-1తో యాజిని (తమిళనాడు)పై, నరుముగ (తమిళనాడు) ఎమ్ భావన (ఆంధ్రప్రదేశ్), 3 -1

బాలుర ఫైనల్స్: నిపున్ (మధ్యప్రదేశ్) ఓం యాదవ్ (ఉత్తరప్రదేశ్)పై 3-1, సెమీ-ఫైనల్స్: నిపున్ (మధ్యప్రదేశ్) వీర్ జైన్ (మహారాష్ట్ర), 3-1తో ఓం యాదవ్ (ఉత్తరప్రదేశ్) రితిక్ శర్మ (ఉత్తరప్రదేశ్)పై గెలుపొందారు. హర్యానా) 3-1, (మధ్యప్రదేశ్), 2-3తో, వీర్ జైన్ (మహారాష్ట్ర) 3-2తో యశ్వంత్‌పై గెలుపొందారు.

ఒప్పో ఎన్3 ఫోన్ విడుదల

- ఈనెల 22 నుండి అన్ని స్టోర్లలో లభ్యం

ప్రజాశక్తి - విజయవాడ అర్బన్ : స్మార్ట్ ఫోన్‌లో అగ్రగామిగా ఉన్న ఒప్పో సరికొత్తగా ఫైండ్ ఎన్3 ఫ్లిప్‌ను మార్కెట్లోకి తీసుకువచ్చినట్లు ఒప్పో షోరూమ్ ప్రతినిధి ఎం.ఎస్.కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ ఫోన్ రు. 94,999లుగా నిర్ణయించారని, ఈ నెల 22వ తేదీ సాయంత్రం 6 గంటల నుండి అన్ని షోరూమ్‌లలోనూ లభ్యమవుతుందని తెలిపారు. క్రీమ్ గోల్డ్, స్లిక్ బ్లాక్ రంగులలో అందరినీ ఆకట్టుకునే విధంగా ఉంటుందని తెలిపారు. ఫైండ్ ఎన్3 కేవలం 198 గ్రాముల బరువు ఉంటుందని, మడతపెట్టినపుడు కేవలం 8.55 సెంటీమీటర్ల పొడవు ఉంటుందని తెలిపారు. కెమేరా సెటప్ కూడా ఉంటుందని తెలిపారు. ఫైండ్ ఎన్3 జి మెయిల్, ఫోటోలు, ఔట్‌లుక్, ఉబర్, గూగుల్ మ్యాప్‌తో సహా 40కిపైగా యాప్‌లకు మద్దతు ఇస్తుందన్నారు.

శాస్త్రవేత్త రాజకుమార్‌ను సత్కరిస్తున్న కళాశాల యాజమాన్యం

మినీ జాబ్ మేళా

జాబ్‌మేళాలో మాట్లాడుతున్న ప్రతినిధులు

ప్రజాశక్తి - హెల్త్ యూనివర్సిటీ : ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివద్ధి సంస్థ, జిల్లా ఉపాధి కల్పన శాఖ ఆధ్వర్యంలో, జిల్లాలోని నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు కల్పించేందుకు గానూ మంగళవారం పోరంకిలోని వరుణ్ నెక్సా షోరూమ్‌లో "మినీ జాబ్ మేళా" నిర్వహించినట్లు డి.విక్టర్ బాబు, జిల్లా ఉపాధికల్పన ఆధికారి, జిల్లా నైపుణ్యాభివద్ధి అధికారి ఎస్.శ్రీనివాసరావు తెలిపారు. ఈ మినీ జాబ్ మేళాలో, వరుణ్ మోటార్స్ గ్రూప్ ఆఫ్ కంపెనీస్‌లో గల వివిధ ఉద్యోగాలకు సంబం ధించి ఇంటర్వ్యూలు నిర్వహించినట్లు తెలిపారు. 51 మంది అభ్యర్థులు ఇంటర్వ్యూలకు హాజరయ్యారని, 29 మంది ఎంపికయ్యారని జిల్లా నైపుణ్యాభివద్ధి అధికారి యస్.శ్రీనివాసరావు తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా డి.విక్టర్ బాబు జిల్లా ఉపాధికల్పన అధికారి, కష్ణా జిల్లా హాజరయ్యారు. ప్రభుత్వం ద్వారా నిర్వహిస్తున్న ఇటువంటి జాబ్ మేళాలను ఉపయోగించుకోవాలని సూచిం చారు. ఈ కార్యక్రమంలో ఎపిఎస్ఎస్‌డిసి సంస్థ జిల్లా నియా మక కార్యనిర్వాహకులు తుర్లపాటి మధు, స్కిల్ కాలేజ్ కోఆర్డి నేటర్ వై.చంద్రశేఖర్, కంపెనీ ప్రతినిధులు పాల్గొన్నారు.

సాంకేతిక ఫలాలు సామాన్యులకు చేరువ కావాలి

ప్రజాశక్తి - వన్‌టౌన్ : ప్రపంచ వ్యాపితంగా సాధిస్తున్న సాంకేతిక ఫలాలు సామాన్యులకు చేరువైనప్పుడే వాటికి సార్ధకత లభిస్తుందని డిఫెన్స్ రీసెర్చ్ అండ్ డవలప్‌మెంట్ లేబరేటరీ (హైదరాబాద్) శాస్త్రవేత్త వి.రాజకుమార్ అన్నారు. పొట్టి శ్రీరాములు చలువాది మల్లికార్జునరావు కాలేజ్ ఆఫ్ ఇంజినీరింగ్ అండ్ టెక్నాలజీ ఆధ్వర్యంలో 'రక్షణ రంగంలో ఆప్టికల్ ఫైబర్ పాత్ర' అంశంపై సదస్సును మంగళవారం నిర్వహించారు. రాజకుమార్ మాట్లాడుతూ పరిశోధనలు నిరంతరం కొనసాగినప్పుడే మానవ జీవన వికాసానికి అవకాశముంటుందన్నారు. కళాశాల కార్యదర్శి పి.లక్ష్మణస్వామి మాట్లాడుతూ విద్యార్థులు మారుతున్న పరిస్థితులకు అనుగుణంగా తమతమ రంగాల్లో వస్తున్న మార్పులను అధ్యయనం చేయాలన్నారు. కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ జె.లక్ష్మీనారాయణ మాట్లాడుతూ రక్షణ రంగంలో ఉపయోగించే ఇంటర్నెట్ ఆఫ్ థింగ్స్, ఆప్టికల్ ఫైబర్స్ కీలక పాత్ర గురించి వివరించారు. కార్యక్రమంలో ఇసిఇ విభాగాధిపతి డాక్టర్ ఏ రవి, వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ ఏ పతాంజలి శాస్త్రి, డాక్టర్ విజయ దుర్గాప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

ప్లాటినమ్ ఆభరణాల ఆవిష్కరణ

ప్రజాశక్తి - విజయవాడ అర్బన్ : ఇటీవల కాలంలో అన్ని శుభకార్యాలకు బహుమతులను అందించేందుకుగానూ ప్లాటినమ్ ఆభరణాలు ముఖ్యంగా ప్లాటినమ్ లవ్ బ్యాండ్స్ పట్ల ఆసక్తి చూపుతున్నారని ప్లాటినమ్ షోరూమ్ అధినేత కె.పాపారావు తెలిపారు. నగరంలోని ప్లాటినమ్ షోరూమ్‌లో సరికొత్తగా మూమెంట్ ఆఫ్ కమిట్మెంట్ పేరుతో లవ్ బ్యాండ్స్‌ను అందుబాటులో ఉంచినట్లు తెలిపారు. ప్లాటినం అనేది బంగారం కంటే 30 రెట్లు అరుదైనదని అన్నారు. 95 శాతం స్వచ్ఛమైన, అరుదైన ప్లాటినమ్ లబ్ బ్యాండ్ల పట్ల యువత ఆసక్తి చూపుతున్నారని అని తెలిపారు. అన్ని షోరూమ్‌లలోనూ ఈప్లాటినమ్ లవ్ బ్యాండ్స్ అభ్యమవుతుందని ఎక్స్‌క్లూజిలవ్‌గా ప్లాటినం షోరూమ్ నందు కూడా ఉంటాయని తెలిపారు.

ప్రజాశక్తి
ప్రతి అక్షరం... ప్రజల పక్షం

పుట్టినరోజు, వివాహ వేడుక, పదవీ విరమణ, జయంతి, వర్థంతి, శ్రద్ధాంజలి మరియు లీగల్ మొదలగు అన్నిరకాల ప్రకటనలకై...

మీ బంధు మిత్రులకు తక్కువ సమయంలో సమాచారం తెలపాలంటే తక్కువ ఖర్చుతో ప్రకటనలకై మీ సమీపంలోని ప్రజాశక్తి కార్యాలయంలో గానీ లేదా క్రింది నెంబర్‌కు గానీ సంప్రదించగలరు.
సెల్ నెం: 94900 99530, 94900 99218

విజ్ఞప్తి
స్థానిక వార్తలతో పాటు, జాతీయ, అంతర్జాతీయ వార్తలు, విశ్లేషణల సమాహారం... ప్రజాశక్తి. చందా దారులుగా చేరండి.
94900 99218, 9490099530 నెంబర్లను సంప్రదించండి.